DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER RECORDS
FILE COPY

సంపుటం 11 సంచిక 269

స్థాపితము 1926 రిజిష్టరు నం H 45

గోలకొండపత్రిక

హైద్రాబాద్ 9-10-1958 గురువారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు
7 నయాపైసలు

100937

ఇండియా అవసరాలకు బ్రిటన్ సహాయం

న్యూఢిల్లీ, అక్టో 8

ఆర్థిక నిపుణుల సమావేశంలో పాల్గొని బొంబాయిమీదుగా లండన్‌కు బయలు దేరిన బ్రిటిష్ ఆర్థిక మంత్రి డెరిక్ అమెరి నేడొక విలేఖరుల గోష్ఠిలో అభివృద్ధి ప్రణాళికలకై ఇండియా దీర్ఘ కాలిక అవసరాలను బ్రిటన్ ఆదుకొంటుందని చెప్పాడు కామన్వెల్తు సహాయతాబుణనిధులు బిగిసిపోయాయని ఆతడన్నాడు. ఇండియాకు అంతర్జాతీయంగా ఇటీవల లభించిన సహాయం వచ్చే సంవత్సరం మార్చి ఆఖరు వరకు సరిపోతుందనీ ఆ తరువాతి అవసరాలను గురించి అప్పుడు ఆలోచించడం జరుగుతుందనీ అమెరి తెలిపాడు. (యు. పి ఐ)

యూనోలో చైనా సభ్యత్వ అవశ్యకత

టోకియో, అక్టోబర్ 8: ఐక్యరాజ్య సమితికి చెందిన ప్రపంచాహార సంస్థ ప్రాంతీయ సమావేశంలో ప్రసంగిస్తూ సిలోన్ వ్యవసాయ మంత్రి ఐక్యరాజ్య సమితిలో చైనా సభ్యత్వ అవశ్యకతను నేడు వక్కాణించాడు. ఈ ప్రాంతంలో చైనా ప్రధాన ఆహారోత్పత్తి దేశమనీ వ్యవసాయ రంగంలో ఎంతో అభివృద్ధి కాంచిన దాని వల్ల ఇతర రాజ్యాలు లాభం పొందజాలక పోవడానికి యూనోలో సభ్యత్వం దానికి లేకుండటే కారణమనీ ఆతడన్నాడు. ఇండియా, తాయిలాండ్, సిలోన్‌లలో ప్రకృతి వైపరీత్యాలవల్ల తక్కువ ఉత్పత్తి జరిగిందనీ అధికోత్పత్తికి నవీనోపకరణాలతో పాటు సామూహిక పద్ధతులు పునర్నిర్మాణం అవసరమనీ ఆతడు పేర్కొన్నాడు. (యు. పి. ఐ)

పాకిస్తాన్ అంతటా సర్వ సేనాధిపాలనక్రింద 'మార్షల్ లా' అమలు

నూన్ మంత్రి వర్గంతోపాటు ఉభయ పాక్ ప్రభుత్వాల రద్దు: ప్రెసిడెంటు మీర్జా చర్య

అన్ని పార్టీలు, శాసనసభల రద్దు కూడా

త్వరలో కొత్తరాజ్యాంగము తయారుచేయబడి రిఫరెండం చేకొనబడుతుందట

కరాచీ, అక్టోబర్ 8

పాకిస్తాన్ ప్రెసిడెంట్ ఇస్కందర్ మీర్జా కేంద్రంలోని ఫిరోజ్‌ఖాన్ నూన్ మంత్రి వర్గాన్ని, పశ్చిమ, తూర్పు పాకిస్తాన్ రాష్ట్రాలలోని మంత్రి వర్గాలనూ రద్దుచేసి దేశమంతటా మార్షల్‌లా (సైనిక శాసనం)ను విధించారు. ఆయన జాతీయ పార్లమెంటును, రాష్ట్ర శాసనసభలనూ కూడ రద్దుచేశారు.

సర్వ సేనాని జనరల్ అయూబ్‌ఖాన్ చీఫ్‌మార్షల్‌లా అడ్మినిస్ట్రేటర్‌గా నియమించబడినాడు. ప్రెసిడెంటు మీర్జా పాకిస్తాన్‌లోని మొత్తం అన్ని రాజకీయ పార్టీలనూ నిషేధించారు.

పోర్టుఫోలియోల కేటాయింపు ప్రశ్నపై నూన్ మంత్రివర్గంమండిగత శాంతి ఆర్గురు అవామీలీగ్ సభ్యులు ఉపసంహరించు కోబడినందువలన ఏర్పడిన రాజకీయ అశాంతి దృష్ట్యా ప్రెసిడెంట్ యీ చర్యను గైకొన్నారు.

నిన్న ప్రధాని నూన్ రెండు పార్లమెంటు సభ్యులనూ పునర్నిర్మించి పరిస్థితిని పర్దు బాటు చేయబోయాడు. కాని ఆ తరువాత కొన్ని గంటలలోనే ప్రెసిడెంటు మీర్జా యీ తీవ్రచర్యను గైకొని పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్య పాలనకు స్వస్తి చెప్పి అన్ని అధికారాలనూ తానే స్వీకరించాడు.

10 సంవత్సరాల క్రితం యీముస్లిం దేశం ఆవతరించిన తరువాత అధికారాన్ని కోల్పోయిన 8వ మంత్రివర్గం నూన్‌ది. అప్పటినుండి యిప్పటి వరకూ పాకిస్తాన్‌లో జనరల్ ఎన్నికలే జరగలేదు. 10 మాసాల క్రితం ఫిరోజ్‌ఖాన్ నూన్ మంత్రివర్గం అధికారంలోకి వచ్చింది.

జనరల్ ఎన్నికల వాయిదా

కొత్త రాజ్యాంగంపై రిఫరెండం

పాకిస్తాన్‌లోని యిప్పటి పరిణామాలు జనరల్ ఎన్నికలు కాల నిర్ణయం లేకుండా వాయిదా పడడానికి దోహదం చేస్తాయని రాజకీయ వర్గాలలో భావించబడుతున్నది.

ప్రెసిడెంటు మొత్తం సైనిక దళాన్నంతటినీ చీఫ్ మార్షల్‌లా అడ్మినిస్ట్రేటర్‌గా నియమించబడిన జనరల్ అయూబ్‌ఖాన్ కమాండ్‌లో ఉంచారు.

ప్రెసిడెంట్ మార్షల్‌లాను ప్రవేశపెడుతూ చేసిన ప్రకటనలో యీ చర్యను గైకొనవలసి వచ్చినందుకు చాలా విచారిస్తున్నానని పేర్కొన్నారు. "దేశం, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా యీ చర్యకు పూనుకొన్నాను" అని ఆయనన్నారు. ఆయనింకా యిలా పేర్కొన్నారు:

"దేశభక్తిగలవారు, శాసనాన్ని గౌరవించేవారు సుఖంగా, స్వేచ్ఛగా ఉంటారని వాగ్దానం చేస్తున్నాను. దొంగవ్యాపారులు అవినీతి పరులు అసంతృప్తినిపొందుతారు. ఎందుకంటే వారి కార్యకలాపాలకు దీనివలన కొంత అవరోధం ఏర్పడుతుంది. అట్టి దేశద్రోహులు పాధ్యమైతే దేశాన్ని విడచి వెళ్ళిపోవడం మంచిది.

త్వరలో కొత్తరాజ్యాంగం: రిఫరెండం

"ప్రజల సంక్షేమానికి వినియోగపడే ఇస్లాం సూత్రానుగుణమైన రాజ్యాంగాన్ని రూపొందించే నిమిత్తం నిపుణులతో త్వరలో ఒక కమిటీని నియమిస్తానని ప్రెసిడెంటు ప్రకటించారు. ఆ రాజ్యాంగంపై రిఫరెండం జరుగుతుంది.

మిలటరీ పరిభుత్వ ఆఫీసులు, పాకిస్తాన్ రేడియో భవనాలు, యితర కీలకాల్ని కాపలా కాస్తున్నవి.

రాజాబహద్దుర్ స్మారక వాలీబాల్ పోటీలు

హైద్రాబాద్, అక్టోబర్ 8

రాజాబాహద్దుర్ వెంకట రామారెడ్డి స్మారక రెండవ అఖిలభారత వాలీబాల్ టోర్నమెంట్ అక్టోబర్ 22 నుండి శాక 23 వ తేదీ నుండి ప్రారంభంకాగలదు. ఎంట్రీలు పంపడానికి ఆఖరుతేది అక్టోబర్ 11. విక్టరీ ప్లేగ్రౌండ్స్‌లో ఈటోర్నమెంటు జరుగుతుంది.

కాశీ హిందూవిశ్వవిద్యాలయంముందు లాఠీఛార్జి

15 గురు విద్యార్థుల అరెస్టు

వారణాసి, అక్టోబర్ 8

కాశీహిందూ విశ్వవిద్యాలయం ఆవణలోనికిపోకుండా వైస్ ఛాన్సెలర్‌ను అటకాయించిన సందర్భంగా విద్యార్థులను చెదరగొట్టడానికి యీవేళ పోలీసులు లాఠీఛార్జి జరిపి 15 గురిని అరెస్టు చేశారు.

నిన్న తీసుకున్న నిర్ణయంప్రకారం యీవేళ విద్యార్థులు యూనివర్సిటీ ముందుచేరి ప్రదర్శనలు పికెటింగ్‌ల రూపంలో శోకదినం జరిపారు.

నేడు జరిగిన లాఠీఛార్జి చాలా బాధపాటిదనీ బహుశా కొందరికేమైనా కొద్దిపాటి గాయాలు తగిలితే తగిలి ఉండవచ్చునని అధికారులన్నారు. 12 మందికి అందులో 6 గురికి తీవ్రముగా గాయాలు తగిలినట్లు విద్యార్థి వర్గాలు చెప్పాయి.

నేటినుండి అనిర్దిష్ట కాలవ్యవధితో కాశీ హిందు విశ్వవిద్యాలయంమూసివేయబడింది.

[యు-పి-ఐ]

కడపవద్ద బుగ్గవాగు మీద వంతెన ధ్వంసం

బొంబాయి- మద్రాసు లైనుమీద నేరుగా ప్రయాణాలకు ఆటంకం; సికింద్రాబాదు సెక్షన్‌లో కొన్ని రైళ్లరద్దు

కడప, అక్టోబర్ 8

గత కొన్నిదినాలుగా కురుస్తున్న వానలవల్ల బుగ్గవాగుపై గల రైలువంతెన (కడప సమీపాన) పూర్తిగా కొట్టుకు పోయింది, పుల్లంపేట, మామందూరు, కొండాపురముల వద్దగల వంతెనలు దెబ్బతిన్నాయి. ఇందువల్ల రేణిగుంట- కడప సెక్షన్ లో నేరు ప్రయాణాలు నిలిచిపోయాయి.

బుగ్గవాగుపై వంతెన పడిపోయి, ఇతర వంతెనలు కొన్ని ప్రమాదకరంగా తయారయినందున బొంబాయి-మద్రాసు లైను మీద తూర్పు ప్రయాణాలు నిలిపివేయబడడంతో బొంబాయి- మద్రాస్ ఎక్స్‌ప్రెస్ వాడి- సికింద్రాబాదు విజయవాడల మీదుగా మళ్లించబడింది. రైల్వే అధికారులు మరమ్మతులకు పూనుకొన్నారు.

ఈ ప్రాంతంలో యీ ఉదయం 8 గంటలకు తీసుకున్న రీడింగ్ ప్రకారం 270.4 మిల్లి మీటర్ల వర్షపాతం పడినట్లు తెలుస్తున్నది ఈవేళ మధ్యాహ్నం కొద్దిగా తెరిపి ఇచ్చింది.

ఈ కుంభ వృష్టులకు కడపలో ఏమీ ప్రాణనష్టం జరుగలేదు. కాని బుగ్గవాగులో ఎగువనుండి రెండుశవాలు, కొన్నిగుడిసెలుకొట్టుకువచ్చాయి. శవాలు గుర్తుపట్టబడలేదు. వల్లపు ప్రాంతాల ప్రజలను రక్షిత ప్రదేశాలకు చేర్చారు, సహాయతాకృషి సాగుతున్నది.

కడపజిల్లాలో టెలిఫోన్ సౌకర్యాలుకూడా దెబ్బతిన్నాయి.

హైదరాబాద్- సికింద్రాబాద్ నగరాలలో కూడా నిన్నటినుండి వర్షాలు ప్రారంభమైనాయి. ఈ వర్షాలు రేపు కూడా ఉంటాయని తెలుస్తున్నది. తర్వాతకూడ వాతావరణంమేఘావృతంగానే ఉండవచ్చు కోస్తాప్రాంతం, రాయలసీమ, తెలంగాణాల్లో నిన్న వర్షాలు పడ్డాయి.

సికింద్రాబాద్ సెక్షన్‌లో కొన్నిరైళ్ళ రద్దు

ఈ నెల 9 వ తేదీన సికింద్రాబాద్ నుండి బయలుదేరే 43 డౌన్ హైద్రాబాద్- హౌరా ఎక్స్‌ప్రెస్, పదవ తేదీన బెజవాడనుండి బయలుదేరే 45 అప్ హైద్రాబాద్ - హౌరా ఎక్స్‌ప్రెస్‌లతో ప్రారంభించి సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ సెక్షనులో నడిచే 331 డౌన్, 332 అప్ (సికింద్రాబాద్-వాడి) రైళ్ళు, 471 డౌన్, 472 అప్ (సికింద్రాబాద్-వరంగల్) డీసెల్ కార్లు తిరిగి ప్రకటించేవరకు రద్దుచేయబడ్డాయి.

13 డౌన్, 14 అప్ బొంబాయి-మద్రాసు ద్వైవార జనతా ఎక్స్‌ప్రెస్ కూడా నిలిపివేయబడింది.

సదరన్ రైల్వే రేణిగుంట - కడప సెక్షనులో రైల్వేలైన్లకు పలుతావుల్లో గండ్లు పడినందున ఆ రైళ్ళు సికింద్రాబాద్ సెక్షను మీదుగా మళ్ళించబడ్డ కారణంగా సికింద్రాబాద్-కాజీపేట సెక్షనులో గల రైల్వేలైను యీ అవసరపు రైళ్ళ తాకిడికి తట్టుకో జాలదు కాబట్టి యీ సెక్షనులో కొన్నిరైళ్ళను భద్రతా చర్యగా అధికారులు రద్దుచేశారని ప్రకటించబడింది.

9 డౌన్, 43 డౌన్, 45 అప్‌లకు ఒక ఎగువతరగతులబోగీ (వాల్తేరుకు-మరోమూడోతరగతిబోగీ (పశాకు) సికింద్రాబాద్- బెజవాడ, వాల్తేరు) హౌరాలమధ్య తగిలించబడుతాయని కూడా తెలుపబడింది. [యు-పి- ఐ-]

.....

ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద సంఘము (హైద్రాబాద్) ఎనిమిదవ వార్షికోత్సవము

హకీం నారాయణదాసు 77 వ జన్మదినోత్సవము ఈ నెల 10 వ తేదీన కింగ్ కోఠీ రోడ్ లోని నారాయణవిలాస్‌లో జరుపబడుతవి.

హైదరాబాద్ నగరంలో ఇప్పటికీ కాంగ్రెసుదే పైచేయి

నగర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి అంగీకారం

హైదరాబాద్, అక్టోబర్ 8

కాంగ్రెసులో ఎన్ని అభిప్రాయ భేదాలు-ముఠాలు ఉన్నప్పటికీ, అది ఎంత ప్రజాభిమానాన్ని క్రమంగా కోల్పోతున్నప్పటికీ యీనాటికికూడా కాంగ్రెసే ప్రధాన పక్షంగా వ్యవహరించగలుగుతున్నదని హైద్రాబాద్ నగర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కె.ఎల్. మహేంద్ర అభిప్రాయం వెల్లడించారు. నగరంలో కమ్యూనిస్టు పార్టీకి మంచి పలుకుబడి ఉంది గాని మెజార్టీని నడిపించగల ప్రాంతం ఏదీ కూడా దానికి లేదని ఆతడన్నారు.

నగరంలో పరిశ్రమలు తక్కువ. ఎక్కువమంది కార్మికులు ప్రభుత్వోద్యోగులుగా ఉన్నందున కేవల రాజకీయాల్లో పాల్గొంటారు. ఎక్కువ మంది నగర జనాభా పేదవారు. వారిలో 80 శాతం వందలోపు సంపాదించేవారేనని శ్రీ మహేంద్ర అన్నారు. అక్టోబరు 17 నుండి 20 వరకు జరిగే కమ్యూనిస్టుపార్టీ సభలకు యీపేదలే ధనసహాయానికి పూనుకుంటున్నట్లు ఆయన చెప్పారు. 1955లో నగరంలో కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం 250 ఉండగా ఇప్పుడు 700 ఉన్నదట. వీరిలో 500 కార్మికులు మిగిలినవారు విద్యార్థులు, మధ్యతరగతివారు, నిరుద్యోగులూ.

[ఎ-ఎస్-ఎస్]

రిట్రెంచి అయిన ఏలూరు కార్మికులకు నష్టపరిహారం

వెంకట్రామా పవర్ ప్రెస్ యజమానులచే 4న్నర వేలు చెల్లింపు

ఏలూరు, అక్టో 8

పాత్యపుసక ప్రచురణ జాతీయం చేయబడడం వల్ల గత డిసెంబర్‌లో వెంకట్రామా పవర్ ప్రెస్ యజమానులు 52 మంది కార్మికులను రిట్రెంచి చేసి నష్టపరిహారం చెల్లించనిరాకరించినందున ఏర్పడిన వివాదం హైద్రాబాద్ ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ విచారణలో ఉండగానే ఇక్కడ యజమానులు కార్మికుల హక్కులను గుర్తించి వారికి రావలసిన నష్టపరిహారం క్రింద రు. 4662-12-0 జాతీయప్రెస్ వర్కర్సు యూనియన్ వారికి చెల్లించి రాజీ చేసుకున్నారు. ఈ సొమ్ము రిట్రెంచి అయిన కార్మికులకు ఈనెల 4వ తేదీన కాంగ్రెసుభవనంలో పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కొప్పుల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన యూనియన్ సర్వసభ్యసమావేశంలో ఆంధ్ర ఐ.ఎన్.టి.యు.సి. కార్య నిర్వాహక అధ్యక్షులు శ్రీ ఎం వి సోమసుందరం అందజేశారు. కార్మికులు తమకులభించిన సొమ్మునుండి పదవవంతు యూనియన్‌కు నిరాకరించారు. (ఎ-వి)

భారతజాతీయ ప్రదర్శనం

విదేశాల్లో ప్రదర్శనాలకన్న భారీఎత్తున ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబరు 8

ఇండియా-1958 ప్రదర్శనానికి యీసాయంత్రం ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం జరిపారు. లీప్జిగ్, పోజనాన్ ప్రదర్శనాలకన్న పెద్దదైన యీ ప్రదర్శనం123ఎకరాలమేరలో160 పరిశ్రమలప్రాతినిధ్యంకలిగిఉంది

ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ ప్రధాని నెహ్రూ ఎన్ని కష్టనష్టాలనైనా ఎదుర్కొని జీవన ప్రమాణాన్ని అధికం చేయాలన్న నిర్ణయంమండి ఏశక్తీ కూడా ఇండియాను దూరం చేయజాలదనీ కష్టావసరతానికి త్యాగాలు తప్పక ప్రదర్శింపబడుతాయనీ ఆశాభావం వ్యక్తంచేశారు. శాస్త్రీయ రంగంలో ప్రగతికి ఇండియా ఎంత త్యాగం చేయాల్సివస్తుందో అని ఒక్కప్పుడు ఆలోచన వస్తుందని ఆయన ప్రస్తావించారు. ఇలాంటి ప్రదర్శనాలు విదేశాలకు స్నేహ సుహృద్భావ సందేశాలుగా పనిచేస్తాయని ఆయన అన్నారు.

ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ ప్రసంగిస్తూ యీప్రదర్శనం భారత ప్రగతికి చిహ్నప్రాయంగా సమూనాగా ఉందన్నారు. పరిశ్రమలమంత్రి శ్రీలాల్ బహాదర్‌శాస్త్రికూడా ప్రసంగించారు. రాష్ట్రపతి డా॥ ప్రసాద్ శుభసందేశం పంపారు. (యు పి.ఐ)

[8 వ కాలం తరువాయి]

యుద్ధ నినాదాల నిరసన

పాకిస్తాన్ విదేశాంగ విధానం యేమాత్రం సంతృప్తికరంగా లేకపోగా దానికిబాధ్యులయినవారి చేతనే విమర్శింపబడే స్థితికి వచ్చిందనీ, గత ప్రభుత్వం గుడ్డిగా తాము తమ స్థితి ఎలా ఉంటుందో గ్రహింపులేకుండా ఇండియాతో యుద్ధానికి కాలుదువ్వుతూ ప్రకటనలు చేసిందనీ, యిప్పుడు సాధ్యమైనంతగా విదేశాలతో స్నేహమే లక్ష్యంగా పరిపాలన సాగుతుందనీ ప్రెసిడెంటు మీర్జా ప్రకటించాడు

ఢిల్లీవర్గాల వ్యాఖ్యానం

న్యూఢిల్లీ, అక్టోబరు 8: పాకిస్తాన్‌లో మార్షల్‌లా ప్రకటనపై ఢిల్లీలో అధికారవర్గాలేమీ నేడు వ్యాఖ్యానించలేదు. కొన్ని రాజకీయవర్గాల దృష్ట్యా ఇది పాకిస్తాన్‌లో సైనికం విప్లవం తప్ప వేరుకాదని భావం వెల్లడించబడింది. (యు.పి.ఐ)

దేశద్రోహుల నుండి రక్షణకే ఈచర్య

అడ్మినిస్ట్రేటర్ అయూబ్‌ఖాన్, ప్రెసిడెంట్ మీర్జాల రేడియో బ్రాడ్‌కాస్ట్

ఇండియాతో యుద్ధ నానిదాలపట్ల నిరసన

కరాచీ అక్టోబర్ 8

పాకిస్తాన్ అధ్యక్షుడు గతరాత్రి మార్షల్‌లా ప్రకటించిన అనంతరంకూడా దేశంలో ఎక్కడా ఏవిధమైన ఆందోళనకరవాతావరణంలేదనీ అంతా ప్రశాంతంగా ఉన్నట్లు ప్రధాన నగరాలనుండి వార్తలందాయనీ పత్రికల్లో మార్షల్‌లానుగురించి వ్యాఖ్యానాలు చేయవద్దని అడ్మినిస్ట్రేటర్ జనరల్ అయూబ్‌ఖాన్ ఉత్తర్వులుచేశారనీ రేడియో పాకిస్తాన్ వెల్లడించింది.

ఈవేళ అయూబ్‌ఖాన్ ప్రభుత్వ సెక్రటరీల సమావేశంజరిపి తనకు అసిస్టెంటుగా జనరల్ అజీజ్‌అహ్మద్‌ను నియమించి మార్షల్‌లా అమలుకు దేశాన్ని ఐదు మండలాలుగా విభజించాడు.

తూర్పు పాకిస్తాన్‌కు మార్షల్‌లా అడ్మినిస్ట్రేటర్‌గా జనరల్ ఉమ్రావ్‌ఖాన్ నియమింపబడ్డాడు.

సింధుమైదానం చీనాబ్ నదుల మధ్య ప్రాంతంలో జనరల్ సర్ఫరాజ్‌ఖాన్ రావల్పిండి కేంద్రంగా పరిపాలకుడుగా వ్యవహరిస్తాడు. పెషావర్ ప్రాంతానికి జనరల్ శక్తార్‌ఖాన్ అధికారిగా ఉంటాడు. ఈయన నేడు అన్ని రాజకీయ పక్షాలకార్యాలయాల్నీ సోదాచేసి సీలువేయవలసిందిగా ఉత్తర్వు చేశాడు.

అయూబ్‌ఖాన్ బ్రాడ్‌కాస్టు

ఈరాత్రి పాకిస్తాన్ మార్షల్‌లా అడ్మినిస్ట్రేటర్ జనరల్ అయూబ్‌ఖాన్ రేడియో ప్రసంగం చేస్తూ స్వార్థపరులు రాజకీయ జూదరులు దేశశ్రేయస్సును స్వార్థ ప్రయోజనాలకయి విక్రయించబూని అరాచక పరిస్థితులు కల్పించిన యీ తరుణంలో వేరే గత్యంతరంలేక ప్రెసిడెంట్ మీర్జా దేశంలో మిలటరీ పాలనను ప్రవేశపెట్టవలసి వచ్చిందని వివరించాడు. ఖాయిదే అజాంజిన్నా, లియాకతలీఖాన్‌ల మరణానంతరం దేశంలో అధికారదాహంతో వాయకులు కాట్లాడడం ప్రారంభించారని ఆతడన్నాడు ముసుపు పరిపాలన అంతా మతవిషయక, రాజకీయ, స్వార్థప్రవృత్తులతో సాగి దేశాన్ని అపఖ్యాతిపాలు చేయడానికి కారణమైందనీ ప్రస్తుత పరిపాలనా యంత్రాంగం దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుందనీ నేటి రాత్రి జనరల్ అయూబ్‌ఖాన్ పాకిస్తాన్ ప్రజలకు హామీఇచ్చాడు

ఏమాత్రం ఎవరు అల్లర్లు ప్రేరేపినా వారిని తక్షణమే అణచి వేయడానికి ప్రభుత్వం సంకోచించదని ఆతడు నేటి రాత్రి హెచ్చరించాడు. మార్షల్‌లా ఉల్లంఘనల్ని విచారించేందుకుసేశంతో ట్రిబ్యునల్స్ ఏర్పాటవుతాయని ఆతడన్నాడు, ప్రజలంతా సహకరించాలిందిగా ఆతడు విజ్ఞప్తి చేశాడు.

మీర్జా ప్రసంగం

ప్రెసిడెంట్ జనరల్ ఇస్కిందర్ మీర్జా కూడా యీ రాత్రి రేడియో పాకిస్తాన్‌నుండి ప్రసంగిస్తూ ప్రమాదకరమయిన రాజీపద్ధతులతో కూడుకున్న ప్రస్తుత రాజ్యాంగాన్ని రద్దు చేయక తప్పలేదన్నాడు. పాకిస్తాన్ సమైక్యతను భగ్నంచేస్తున్న రాజ్యాంగముకన్న తనకు ప్రజల శ్రేయస్సు ప్రధానమన్నాడు దేశద్రోహుల సంఖ్య పెరిగిపోయింది, పరిపాలనలో అవినీతి ప్రబలమైంది, దేశంలో నిజాయితీ పరుల సంఖ్య బహుస్వల్పమైంది రాజకీయ పదవీదాహం అమితమైంది. ఈ పరిస్థితులలో నేనీచర్య తీసుకున్నానని ప్రెసిడెంటు మీర్జా చెప్పాడు. పాకిస్తాన్‌లోని పరిస్థితులు అధమాధమ తరగతికి చెందిన నియంతృత్వానికి చిహ్నంగా తయారయ్యాయన్నాడు. కొందరు నాయకత్వంకోసం విదేశాలతో కూడా రాజీపడ్డాలు సాగించారంటూ యిటువంటి పరిస్థితులు రక్తపాతానికే దారితీస్తాయి కాని శాంతి భద్రతలను నిలుపజాలవని మీర్జా తెలిపాడు

[8 వ కాలం చూడుడు]

వ్యవసాయ విద్యలో ఉన్నత శిక్షణ

భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ ఆధ్వర్యాన పోస్టు గ్రాడ్యుయేటు స్కూలు స్థాపన

న్యూఢిల్లీ, అక్టో 8

భారత వ్యవసాయ పరిశోధన సంస్థ 53 ఏళ్ళ చరిత్రలో ప్రముఖఘట్టంగా యిటీవలే విశ్వవిద్యాలయంగా రూపొందింది. విశ్వవిద్యాలయాల గ్రాంటుల సంస్థ చట్టం మేరకు ఈసంస్థకు ఈకొత్త ప్రతిపత్తి లభించింది.

ఈఅక్టోబరు 6 వ తేదీన ఈ సంస్థ రాక్‌ఫెల్లర్ సంస్థ తోడ్పాటుతో ఒక పోస్టుగ్రాడ్యుయేటు పాఠశాలను ప్రారంభించింది. యం.యస్.సి. పి.హెచ్.డి. డిగ్రీలు పొందడానికి ఈపాఠశాలలో శిక్షణ యివ్వబడుతుంది.

భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ 1924 లోనే వ్యవసాయ విషయాలలో పోస్టుగ్రాడ్యుయేటు శిక్షణ సౌకర్యాలను కల్పించింది. 1937నుంచి అసోసియేట్ షిప్‌డిప్లొమాలను యిస్తున్నది. 1945 లో పోస్టుగ్రాడ్యుయేటు శిక్షణ కార్యక్రమం క్రమపద్ధతిలో వ్యవస్థాబద్ధం చేశారు ఈ అసోసియేట్ షిప్పు కోర్సు వ్యవసాయ పరిశోధనలలో ఉమేజవారీ శిక్షణ వంటిది. ఈ డిప్లొమా వ్యవసాయంలో యం.యస్.సి. డిగ్రీకి సమానమని దేశవ్యాప్తంగా పరిగణించారు. అయినప్పటికీ ఇది సరిపోలేదు. వ్యవసాయ విజ్ఞాన రంగంలోని వివిధ శాఖలలో ప్రత్యేక కృషిచేసి, పోస్టు గ్రాడ్యుయేటు డిగ్రీలు పొందాలంటే అభ్యర్థులు విదేశాలకు వెళ్ళక తప్పడం లేదు. ఈ అవసరాలను తీర్చడానికి వ్యవసాయ విద్యలో యం.యస్.సి; పి.హెచ్.డి. డిగ్రీలు యివ్వడానికి పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులను ఈ సంస్థలోనే ప్రత్యేకపెట్టాలని నిర్ణయించారు. ఈ సంస్థకు యిరుదుకవసరమైన హంగులన్నీ వుండడంవల్ల ఈ కొత్త పాఠశాల శిక్షణా ప్రమాణాలు ఇతర దేశాలలోని ఉన్నత విద్యాసంస్థల శిక్షణాప్రమాణాలతోతులతూగగలవు ఒక అమెరికన్ దాత యిచ్చిన విరాళంతో భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ 1905 లో ఆవిర్భవించింది. అర్థశతాబ్ది తర్వాత రాక్ ఫెల్లర్ సంస్థ యిప్పుడీ పాఠశాలను నెలకొల్పడానికి సహాయం చేస్తున్నది. విద్యార్థులు కోర్సు పూర్తిచేసిన తర్వాతవరసగాకొన్నిసమగ్రమైనపరీక్షలకుకూర్చోవాలి.

భారత వ్యవసాయ పరిశోధనా సంస్థను 1905 లో బీహారులో పూసాలో నెలకొల్పారు. 1934 లో బీహారులో సంభవించిన పెద్ద భూకంపం తరువాత దీనిని ఢిల్లీకి మార్చారు.

ఈ సంస్థలో యిప్పుడు ఒక డైరెక్టరు కార్యాలయం, ఏడు ప్రత్యేక శాఖలున్నాయి. ఈ సంస్థ క్రిందవున్న ప్రాంతం విస్తీర్ణం 1,000 ఎకరాలు, ఈ సంస్థక్రిందవున్న వ్యవసాయభూమి ఒక కాలువ, గొట్టపు బావుల ద్వారా సాగుచేస్తున్నారు. ఇక్కడి లైబ్రరిలో 1,40,000 సంపుటాలకు పైగా వున్నాయి. వ్యవసాయ విజ్ఞానం, దాని అనుబంధ విషయాలకు సంబంధించిన పత్రికలు సుమారు వెయ్యిదాకా వస్తాయి.

వ్యవసాయ పరిశోధనలలో అణుశక్తి వినియోగం, భూసారం పరిశోధన శాలలు, తృణధాన్యాల అభివృద్ధి పథకం, భూవినియోగం సర్వేల పథకం, గ్రామాలలో విస్తరణ కార్యక్రమం, ఢిల్లీలో తీవ్రతర సాగుపథకం మొదలైన వాటిని ఈ సంస్థ అమలు జరుపుతోంది.

విద్యావతులు నర్సులుగా చేరి సేవ చేయండి

భారతీయ శిక్షిత నర్సుల సంస్థ స్వర్ణోత్సవ సభలో ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైద్రాబాద్, అక్టో 8

వైద్య సహాయం, శ్రద్ధాభక్తులతో కూడిన చికిత్సా సౌకర్యాలు ఎంతగానో అవసరంగాఉన్న గ్రామప్రాంతాల ప్రజలకు సేవచేసే ఉదాత్తాశయంతో కొన్ని స్వల్పసౌకర్యాలను, సదుపాయాలను త్యాగంచేసి అయినాసరే విద్యావతులైన బాలికలు నర్సులుగాచేరి గ్రామసీమలకువెళ్లి పనిచేయాల్సిందిగా నేడు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కోరారు.

భారతీయ శిక్షిత నర్సుల సంస్థ స్వర్ణోత్సవ సభ యీవేళ హైద్రాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్‌లో జరిగింది. ఈసభకు కేంద్ర ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ అధ్యక్షత వహించారు.

స్వర్ణోత్సవాన్ని ప్రారంభిస్తూ శ్రీ నీలం సంజీవరెడ్డి మగవారిని నర్సులుగా రిక్రూట్‌చేసుకోడానికి తాను సిద్ధాంతరీత్యా అంగీకరించేవాడినికాననారు. ఈవృత్తిలో ఉండాల్సిన మార్దవ స్పర్శ ఆడవారికున్నట్లు మగవారికి ఉండదని ఆయన అన్నారు. నర్సులుగాచేరేందుకు ఆడవారు అధిక సంఖ్యలోవస్తే మగవారి రిక్రూట్మెంటును నిలిపివేయవచ్చునని కూడా ముఖ్యమంత్రి అన్నారు. మగనర్సులంటే తనకు విరుద్ధభావం ఏమీలేదనీ నర్సులుగా ఆడవారులభించనప్పుడు వారిపద్ధతిలో వారు (మగవారు) కూడా ఎంతో ఉపకరిస్తున్నారనీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో సాధారణంగా బాలికలు లజ్జావతులుగా ఉన్నారు. కాబట్టి నర్సులుగా కేరళనుండి వచ్చే యువతుల్ని నియమించుకోవలసివస్తున్నదని ముఖ్యమంత్రి తెలిపారు. దేశములో యీనాటికికూడా అవసరమైనంతమంది సుశిక్షిత నర్సులు లేరు. త్వరగా యీ లోపాన్ని సర్దుబాటు కావించుకోవాలి. ప్రస్తుతం సర్వీసులో ఉన్న నర్సులు గ్రామప్రాంతాలకు వెళ్ళి సేవచేస్తూ ముందువారికి మార్గదర్శకంగా ఉండాలని ఆయన ఉద్బోధించారు.

భారతీయ శిక్షిత నర్సులసంస్థ నివేదికను ప్రధాన కార్యదర్శిని కుమారి లక్ష్మీదేవి చదివారు. దేశం నలు

[నాలుగవ పేజీ చూడుడు]

తక్కువ ధరలో ఉత్తమమైనవి ఎంచుకోండి!
ప్లెయిన్, ప్రింటెడ్, ఎంబ్రాయిడర్, నవీనమైన నైలాన్ టీరెలు.
మరియు
అందమైన దుస్తులు
గొప్ప తగ్గింపు
అమ్మకము
ఫ్యాయస్
(A. A) పార్కులేన్, (ఫోన్: 6258) సికింద్రాబాద్.

కనగల్లు మండలంలో కార్మిక మంత్రి పదయాత్ర

కనగల్లు, అక్టో 8

మహాత్మాజీ జన్మదినసందర్భములో గౌరవనీయ మంత్రివర్యులు శ్రీ డి. సంజీవయ్యగారి పాదయాత్ర ప్రపథమమున కనగల్లు మండలములో జిల్లా కాంగ్రెసు నాయకుల పర్యవేక్షణలో ఏర్పాటు చేయబడినది.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావుగారు కనగల్లులో మండల కాంగ్రెసు అధ్యక్షుల బహిరంగసభ ఏర్పాటు చేసినారు.

దాదాపు 20 గ్రామాలనుంచి 8000 ప్రజలు తమ ప్రియతములైన నాయకుల ఆదేశాలను వినుటకు కాంగ్రెసు యందుగల తమ విశ్వాస అనురాగములను ప్రదర్శించుటకు సభలో పాల్గొనినారు. శ్రీ ఆ. మ. శ్రీ రంగాచార్యులుగారు శ్రీవారికి స్వాగత పద్యము సమర్పించారు.

మండల కాంగ్రెసు పక్షాన సమితి అధ్యక్షులు శ్రీ ఎ. వెంకటేశ్వరరావుగారు మంత్రివర్యులను పుష్పమాలాలంకృతులజేసి సన్మాన పత్రము సమర్పించినారు.

కనగల్లు గ్రామ పంచాయతీ పక్షమున శ్రీ కె. నారాయణరెడ్డిగారు సన్మాన పత్రము సమర్పించినారు.

దాదాపు 2 గంటల కాలము శ్రీ సంజీవయ్యగారు గాంధీజీ సిద్ధాంతాలను కాంగ్రెసు ఆదేశాలను ప్రభుత్వ విధానాన్ని సరళభాషలో ఉపన్యసించి నూతనోత్సాహాన్ని రేకెత్తించినారు.

శ్రీఅక్కినేనివల్లి వేణుగోపాలరావుగారి కృతజ్ఞతాభివందనములతో సభ ముగింపబడినది.

కాయగూరలలో ఖనిజాలు

మాస్కో, అక్టో 8

మనం తినే ఆహార పదార్థాలలో విటమిన్లు, మాంసకృత్తులు మొదలైన వేకాక, కొద్దిగా రాగి, కోబాల్టు, తుత్తినాగం, నికెల్, మేంగనీస్ మొదలైన ఖనిజాలుకూడా వుంటాయనీ, ఇవిగాని ఆహారంలో లేకపోతే కొన్ని రకాలవ్యాధులు కలగవచ్చునని ఒక టైలో రష్యన్ శాస్త్రజ్ఞుల బృందానికి నాయకుడైన ప్రొఫెసర్ వాసిలీ లిమొనోవ్ తెలియజేశారు. ఉదాహరణకు ఆహారంలో రాగి, కోబాల్టులు కొరతగావుంటే రక్తహీనతకు దారితీస్తుంది. పొలాల్లో యీ ఖనిజాలను వేసే కాయగూరలలోకి చిన్న చిన్న మోతాదులలో ఎక్కించవచ్చునని యీ శాస్త్రజ్ఞుని అభిప్రాయం. ఈ విషయమై పరిశోధనలుకూడా జరిగాయి. కేబేజీ, కేరట్, బంగాళాదుంపలలోకి కోబాల్టు, రాగి తదితర ఖనిజాలను ప్రవేశపెట్టి యీ కాయగూరలను ఆవులకుపెట్టి, వాటిపాలను పిల్లలకూ బాలింతలకు యిచ్చారు. దీనివల్ల పిల్లల్లోనూ, తల్లుల్లోనూ రక్తహీనత తొలగిపోయింది.

(యు. పి. ఐ.)

పరిశ్రమల సలహా సంఘం

ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు

హైదరాబాద్, అక్టో 8

కుటీర గృహ పరిశ్రమలు మరియు చేతి పనులు కాక భారీ మరియు చిన్న తరహా పరిశ్రమలకయి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పదహారుగురు సభ్యులతో ఒక సలహా సంఘాన్ని ఏర్పరచినది. ఈ సలహా సంఘానికి ముఖ్యమంత్రి అధ్యక్షులు.

ఈ సలహా సంఘం ప్రస్తుతం రాష్ట్రములో గల పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడటమేకాక క్రొత్తవానిని ఏర్పరచుటకు పాయపడగలదు.

రోడ్డు నిర్మాణము

హైదరాబాద్, అక్టోబర్ 8

హైదరాబాద్ మల్లాపల్లిరోడ్డులో 1 నుండి 86 వ మైలువరకు దుమ్ము లేవకుండా చేయుటకు ప్రభుత్వం రు.5.50 లక్షలు మంజూరుచేసింది. నల్లగొండ జిల్లాలో ఆదే రోడ్డు 86 నుండి 61 వ మైలు 546 అడుగుల వరకు మెటలింగ్ చేయుటకు రు 2-30 లక్షలు మంజూరైంది. మహబూబ్‌నగర్ జిల్లాలో మక్తాల్ నారాయణపేట రోడ్‌లో రాతి కట్టడపు పనులకై రు. 4 22 లక్షలు మంజూరుచేయబడింది.

నేడు
2-30 గం॥ మ్యాటినీలు
త్యాగయ్య
(కొత్త కాపీ) (తెలుగు)
తా॥ నాగయ్య, జయమ్మ
ప్రభాత్ హైదరాబాద్
Bahar.

విళంబి సం॥ భాద్రపద బ॥ ఏకాదశి
వ. 9-17 ఉ. 8-0
రా. వ 7 10 మి: 8-39 వరకు
(శాలివాహన శకము: 17-7-1880)
1958 అక్టోబర్ 9 గురువారము.

సైన్యం తగ్గింపు

"నేడు తమ స్వాతంత్ర్యానికి ముప్పు వాటిల్లడానికి సిద్ధంగాఉన్నప్పటికీ సైన్యాన్ని తగ్గించి, దాని ఫలితాన్ని ప్రపంచానికి చాటి చెప్పడానికి ధైర్యం కలిగిన ఏదేని ఒక దేశం మనకు కావాలి. ఇలాంటి దివ్యవరాన్ని దేవుడు ఎవరికి ప్రసాదిస్తాడో తెలియడంలేదు. ఈ నవ్యాదర్శాన్ని మన భారత దేశమే ఎందుకు చేపట్టరాదు? దీన్ని ఆచరణలో పెట్టి, ప్రపంచంలో ఒక దివ్యజ్యోతిని వెలిగించడానికి మన దేశమే యోగ్యమైనది".

—వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్. నెం. 3280
1958 అక్టోబర్ 9
గురువారము

విద్యార్థులు-క్రమశిక్షణ

ఈ నెల 8 వ తేదినుండి నిర్ణీతమైన గడవు యేమియును లేక బెనారస్ విశ్వవిద్యాలయమును మూసివేయుటకు నిశ్చయించుట జరిగినట్లు తెలియుచున్నది. ఈ పరిణామము మిక్కిలి విచారము కలిగించుచున్నది. భారతభూషణ మదన మోహన మాలవ్యా పండితులు తమ సర్వస్వము నర్పించి తమ త్యాగ ఫలితముగా, రూపొందజేసిన బెనారస్ విశ్వవిద్యాలయ పరిస్థితి యీవిధముగా పరిణమించుట దేశీయులందరికిని అత్యంత సంతాపకరమైన సంఘటన. కొన్ని నెలలనుండి యీ విశ్వవిద్యాలయ పరిస్థితులను బాగు చేయుటకు జరిగిన ప్రయత్నాలు సఫలము కానట్లు యీ నిర్ణయము తెలుపుచున్నది.

ఈనాడు విశ్వవిద్యాలయాలలో ఒక విధమైన క్రమశిక్షణారాహిత్యము కనుపించుచున్నది. ఈ క్రమశిక్షణారాహిత్యము బెనారస్ విశ్వవిద్యాలయముయొక్క ప్రత్యేకత మాత్రమే కాదని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఇతర విశ్వవిద్యాలయాలలో ఇటువంటి పరిస్థితులు కొద్దిగనో, గొప్పగనో కనుపించుచున్నవి. కొన్ని విశ్వవిద్యాలయాలలో పరిస్థితి తీవ్రముగానుండినచో, మరికొన్ని విశ్వవిద్యాలయాలలో పరిస్థితి తీవ్రముగా నుండకపోవచ్చును. మొత్తముమీద యీ గాలి దేశమంతటను వీచుచున్నది. పరిస్థితులు ఇదేవిధముగా వ్యాప్తి నొందినచో, భావి తరముయొక్క విద్యాభివృద్ధికి అత్యంత హానికరము కాగలదు. అందుచేత యీ విషయమై చాల జాగ్రత్తగా ఆలోచించి, తగు చర్యలను తీసికొనుట మిక్కిలి అవసరమైయున్నది మన అన్ని అభివృద్ధి ప్రణాళికలకు పునాది భావి తరము పౌరుల శిక్షణ. ఈ శిక్షణ సక్రమముగా జరుగని యెడల ఇతర రంగాలలోని అభివృద్ధి బూడిదలోబోసిన పన్నీరు కాగలదు.

కొంచెము దీర్ఘముగా ఆలోచించినచో, యీ నాడు రాజకీయాల ప్రభావము విద్యార్థి ఉద్యమముమీద ప్రబలముగానున్నట్లు తోచుచున్నది. కార్మికులు, విద్యార్థులు రాజకీయ నాయకుల ప్రయోజనాలకు బలియగు పరిణామాలు యేవిధముగను అభిలషణీయము కాజాలవు. కార్మిక ప్రపంచమును మరియు విద్యార్థిలోకమును రాజకీయ నాయకులు తమ తమ ప్రయోజనాల కొరకు వినియోగించుకొనినచో, దేశములో భవిష్యదభివృద్ధికి ఒక పెద్ద సున్నజుట్టుట జరుగగలదని గ్రహించవలసియున్నది.

రాజకీయాలప్రభావము, రాజకీయ నాయకుల ప్రయోజనాల ప్రభావము యీ రెండు రంగాలనుండి అంతరించినచో అనేక సమస్యలకు పరిష్కార మార్గము సులభము కాగలదని గట్టిగా చెప్పవచ్చును. అందుచేత వివిధ రాజకీయ పక్షాలు మరియు నాయకులు యీ విషయమై దేశాభ్యుదయ దృక్పథముతో ఆలోచించి, సరియైన మార్గమును త్రొక్కుట అవసరమైయున్నది. మరొక సంగతి యేమనగా, విశ్వవిద్యాలయాలలో ఒక విధమయిన పరస్పర సమైక్యత పెంపొందజేయబడుట మిక్కిలి అవసరము. ఇందుకొరకు విశ్వవిద్యాలయ గ్రాంటు కమిషన్‌వంటి సంస్థకు తగిన అవకాశము, అధికారము లభించుట బాగుండగలదు. విశ్వవిద్యాలయాల సమస్యలలో సామ్యము కలదు. వీనిని పరిష్కరించుటకు అవలంబించవలసిన పద్ధతులలోకూడ ఏకత్వము కలదు. భారత జాతీయతా దృక్పథముతో యీ విశ్వవిద్యాలయాల సమైక్యతను పెంపొందించుటకు అనుగుణమైన విధానాలు అవలంబించవలసియుండును. విద్యార్థులు క్రమశిక్షణ కలిగిన ఆదర్శ పౌరులుగా సిద్ధము కావలసిన ఆవశ్యకత యీనాడు ఎంతయో కలదు.

'పదయాత్ర' ద్వారా ప్రజలతో సన్నిహితత్వం

కాంగ్రెసు వాదులకు శ్రీపిడతల రంగారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 8

శ్రీఅహ్మద్ అలీఖాన్, ఎం.ఎల్.ఏ. మల్లేపల్లి, నాంపల్లి ప్రాంతాలలో "పదయాత్ర" జరిపారు. ఇతరస్థానిక కాంగ్రెసు నాయకులుకూడా ఆయన వెంట ఉన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు ప్రజల్ని అభ్యుదయ పథంలో నడిపించగలది ఒక్క కాంగ్రెసు మాత్రమే నని ఆయనన్నారు. కాంగ్రెసు కార్యకర్తలు "పదయాత్ర" కార్యక్రమంద్వారా ప్రజలతో సన్నిహితత్వాన్ని నెలకొల్పుకొని వారి సమస్యల్ని పరిష్కరించడానికి దోహదంచేయాలన్నారు.

సహకార మంత్రి శ్రీ మెహ్దీనవాజ్ జంగ్ తన ప్రసంగంలో జాతిపిత పేర్కొన్న సూత్రాల్ని అనుసరించాలన్నారు.

శ్రీ వాసుదేవనాయక్, మల్లేపల్లి మండల కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడు శ్రీభక్తవాచ్ సింగ్ కూడా ప్రసంగించారు.

భారత ఆర్థికమంత్రి అమెరికా వాషింగ్టన్ వెళ్ళినప్పుడు డల్లెస్ ఇష్టాగోష్ఠి కబుర్లు చెప్పుకొంటున్నప్పటి చిత్రం

సర్వోదయమార్గమే గ్రామసీమను స్వర్గధామంగా మార్చి వేయగలదు

"పదయాత్రా" సభలో హోంమంత్రి ఉద్బోధ

మేడ్చల్, అక్టోబర్ 8

"పదయాత్రా" కార్యక్రమ సందర్భములో మొన్న సాయంత్రము హోంమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి యిచటకు విచ్చేసిరి. తాలూకా, మండల్ కాంగ్రెస్ కమిటీలు, పంచాయతి సమితి, పట్టణ మునిసిపాలిటీ, డెవలప్‌మెంట్ బ్లాక్, వివిధ ప్రజాసంస్థల తరపున అఖండ స్వాగత మొసంగ బడినది. కమ్యూనిటి హాలులో జరిగినసభయందు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ యస్. వెంకట్రామరెడ్డి శ్రీ రంగారెడ్డిని పరిచయం చేస్తూ వారి నాయకత్వమున, వెనుకబడియున్న తెలంగాణా ప్రాంతము శీఘ్రగతిని అభివృద్ధి చెందగలదని ఆశించిరి. మండల కాంగ్రెసు కమిటి కార్యదర్శి శ్రీ యల్. జగదీశ్వరయ్య, పౌరులతరపున ఒక మెమొరాండమును సమర్పించిరి. హోం మంత్రి తమ ఉపన్యాసములో మెమొరాండములో పేర్కొనబడిన అంశముల పట్ల తగు చర్యలను జరుగునము చేయుచు, తన పదయాత్రోద్దేశ్యములను ప్రజలకు వివరించి ప్రస్తుత గ్రామముల హైన్యస్థితిని తొలగించి వానినిస్వర్గధామములుగా మార్చుటకు సర్వోదయ మార్గమే సాధనమని ఉద్ఘాటించిరి.

అక్టోబరు 7 ఉదయమున, మెడ్చల్ దాతారుపల్లి గ్రామములనుకలుపుటకు శ్రమదానముచేపూర్తి చేయబడినరోడ్డు నిర్మాణోత్సవమును శ్రీ రంగారెడ్డి గారు జరిపించిరి. గాంధీజయంతిరోజున జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. వెంకటేశ్వరరావుచే శంకుస్థాపనచేయబడిన రెండు మైళ్ళ పొడవు గల రోడ్డును నిర్మించుటయందు ప్రతి దినము 500 మంది పౌరులు, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొనిరి. ఈసందర్భమున చేసిన ఉపన్యాసములో హోం మంత్రి, యీ భారీయెత్తున చేయబడినరోడ్డుప్రాజెక్టు ప్రశంసనీయమనియు, శ్రమదానముద్వారా యితర గ్రామముల ప్రజలకు ప్రజల ఆదర్శము చూపగల్గిరనియు పాల్గొనినవారినందరిని అభినందించిరి. పిమ్మట మంగళ వాద్యములు, స్కౌటు దళములు, బాలబాలికల వరుసలు, జాతీయ పతాకములతో మంత్రిని దాతారుపల్లి గ్రామమునకు ప్రజలు తీసికొని వెళ్ళిరి. దాతారుపల్లి బహిరంగసభయందు హోం మంత్రి ప్రసంగించుచూ తన మొత్తపు పర్యటనలో మెడ్చల్ పాదయాత్ర ప్రత్యేకముగ తన్ను ఆకర్షించినదనియుదానికి కారణము యిచటి గ్రామస్థులందు వెల్లడియగుచున్న చైతన్యము, కార్యదీక్షయేయనియు, యిది తాలూకా యొక్క ఉజ్జ్వల భవిష్యత్తుకు శుభసూచకమనియు పేర్కొనిరి. గాంధీజీ నిర్మాణకార్యక్రమము, ప్రతిగ్రామము నందమలుజరిగి, ప్రభుత్వము ప్రజల మధ్య సన్నిహితత్వము పెంపొందిన నాడే సుస్థిరమైన, శక్తిమంతమయిన ప్రజా స్వామ్యము స్థాపింప బడగలదని సలహానిచ్చిరి. స్వాతంత్ర్యానంతరము భారతదేశము సాధించిన సర్వతోముఖ ప్రగతిని ప్రస్తుతించుచు, నగరములనుండి పల్లెలవరకు సర్వోదయ భావన వ్యాప్తముచెంది సమానత్వము: త్యాగశీలత, సేవానురక్తి కాయ కష్ట గౌరవము ప్రతి వ్యక్తి గుర్తించిననాడే సంక్షేమ రాజ్యాశయము నెరవేరగలదని వక్కాణించిరి. నెహ్రూజీ నాయకత్వములో మన దేశము అగ్రరాజ్యముల స్థాయిని చేరినదనియు, అట్టి గౌరవ ప్రతిపత్తులను మనము నిలుపుకొనుటకు తగిన సౌష్ఠవ పునాదులను కలిగించు బాధ్యత గురుతరముగయెల్లరిపైఉన్నదని శ్రీ రంగారెడ్డి హెచ్చరించిరి.

కార్యక్రమ ప్రారంభములో జిల్లా కాంగ్రెసు కమిటి అధ్యక్షులు శ్రీ భోజరెడ్డి, శ్రీ రంగారెడ్డికి సుస్వాగతమిచ్చుచూ, అధికారులు పరిపాలనలో చూపుచున్న ఆలసత్వము, జాగు నేడు నిర్మూలింపవలసిన అవసరమున్నదనిరి శ్రీ వి. రామారావు, ఎం.ఎల్.ఎ. వారి జన్మోద్ధరణపట్ల గ్రామస్థుల కర్తవ్యములను గురించిప్రసంగించిరి. గిర్మాపూరు ప్రజల తరపున మంత్రికి ఒకవిజ్ఞప్తి సమర్పింప బడెను. హోంమంత్రి పదయాత్రనుపురస్కరించుకొనికూర్చినకవితను శ్రీ అలీబిన్ సాలం, శ్రీ రామకృష్ణారెడ్డి శ్రీ యం. ఎ. ఫాజిల్, శ్రీ యం. వీరయ్య చదివి వినిపించిరి. తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సీతారామరెడ్డి అభినందనములు, జాతీయ గేయములతో కార్యక్రమము ముగిసెను.

వైశ్యవిద్యార్థి వసతిగృహం

దాతలు ఇచ్చిన విరాళములు

హైదరాబాద్, అక్టోబరు 8

వైశ్యవిద్యార్థి వసతిగృహము (హైదరాబాదు) భవన నిర్మాణమునకు గుంటూరు, విశాఖపట్నం, అనకాపల్లి వైశ్యప్రముఖులు విరాళములు నొసగినందుకు కార్యదర్శిగారు అభివందనములు తెలుపుచు అవివరముల ఇచ్చుట ఇస్తున్నారు:-

గుంటూరు: పరిపాటి వెంకటరత్నం అండ్ సన్స్‌గారు రు. 2500, కొత్తూరి రామయ్యకర్పూరపు రామకృష్ణయ్య అండ్ కంపెని రు. 2500, పొలిశెట్టిసోమసుందరంగారురు 2500, తూనుగుంట్ల వెంకట కృష్ణయ్య వెంకట్రావుగారు రు. 2500, మాశెట్టి శ్రీశైలంగారి కుమారుడు పున్నయ్యగారు రు. 2500, శీశాలివిశ్వేశ్వరబాబాకంపెనీవారు రు.2500, విశాఖపట్టణం: జి. మంగరాజుగారు (విశాఖపట్టణం) రు. 2500, అనకాపల్లి: ఉప్పల పెద్దవెంకట రమణయ్యగారు ఇరవై వేల రూపాయిలు.)

నెల్లూరు వి. ఆర్. కళాశాల విద్యార్థుల సమ్మె

హైదరాబాద్, అక్టోబర్ 8

ఈనెల మొదటి తేదీనుండి నెల్లూరులోని వి ఆర్. కాలేజి విద్యార్థులు వెయ్యి మంది చెరమ్‌ఫీజు హెచ్చింపబడినందుకు సమ్మెచేస్తున్నారు.

కళాశాల నిర్వాహక సమితి చెర్మ్‌ఫీజులో రు. 10 పెంచినది.

హైద్రాబాదు రోటరీక్లబ్ 9వ వార్షికోత్సవం

హైద్రాబాద్, అక్టోబరు 8

హైద్రాబాదు రోటరీక్లబ్ 9 వ వార్షికోత్సవం సందర్భంగా చక్కని విశోద కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

రోటరీక్లబ్ తొలిసమావేశం 1949 సెప్టెంబర్ 12వ తేదీన జరిగింది. క్లబ్ వివిధ రంగాలలో చేసిన కృషిని ఉపాధ్యక్షుడు శ్రీ భావనాని వివరించారు.

కమలాభండారీ, పద్మావాల్మికోత్సవ రొట్టెను కోశారు. మహిళాకళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థిని కుమారి లత చక్కని పాటలు పాడింది. అఖిల భారత యువజనోత్సవం (ఢిల్లీ)లో శాస్త్రీయ సంగీత పోటీలో హైద్రాబాదు తరపున పాల్గొనడానికి ఆమె ఎన్నుకోబడింది. కార్యక్రమాలకమిటి అధ్యక్షుడు శ్రీ కరీం వందన సమర్పణం చేశారు.

ఐక్యఅరబ్ రిపబ్లిక్ మంత్రిమండలి పునర్నిర్మాణం

త్వరలోనే నాసర్ చేయనున్నాడని వార్తలు

కైరో, అక్టోబర్ 8

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ఉపాధ్యక్షులలో ఒకరు సిరియా మాజీ ప్రధాని అయిన సబ్రీ అలీ ఎల్ అస్వీ రాజీనామా పెట్టడం వల్ల తన మంత్రివర్గాన్ని అబ్దుల్ గమాల్ నాసర్ పునర్నిర్మించగలడని తెలుపబడుచున్నది.

ఈ జిప్టుకు మారుగా ఇరాక్‌తో సిరియా లీనీకరణకు ఈతను ప్రయత్నం చేస్తున్నాడన్న ఆరోపణలు ఇటీవల కొన్ని పత్రికలలో కాన్పించడముపై ఈతను రాజీనామా ఇవ్వడం జరిగింది.

పత్రికా పత్రికలలో పడిన వార్తలను ఖండించారు.

వరంగల్‌లోని శివనగర్ వార్డు అభివృద్ధి

వరంగల్, అక్టోబర్ 8

శ్రీ యస్. రాజనర్సయ్య, శివనగర్ వార్డు కాంగ్రెసు సమితి కన్వీనర్ ఒక మెమొరాండమును వరంగల్లు పురపాలక సంఘ అధ్యక్షునికి సమర్పించారు. ఆ మెమొరాండంలో "శివనగర్‌లో రోడ్లు, మరుగుదొడ్లు, మంచినీళ్ళ బావుల నిర్మాణానికి బురద నీరు పోవుటకు పురపాలక సంఘం వారు తక్షణ చర్యలు గైకొనవలయునని కోరబడింది. ముఖ్యంగా రోడ్లు సరిగా లేనందున చాలా ఇబ్బంది కలుగుతున్నదంటూ వాని నిర్మాణమునకు వెంటనే పూనుకొనవలయునని కోరబడింది. నడిచే దారికి వరదలవల్ల గండ్లుపడిన కారణంగా దానినిండా మోకాటి లోతు బురదనీరుయుంటూ ఉన్నది. అందువలన ప్రజలు నడవటానికి చాలా ఇబ్బంది జరుగుచున్నది".

శివనగర్ ప్రజలు తమ జీవనోపాధికై ప్రతిదినమూ వరంగల్లు వ్యాపార ప్రదేశమునకు దరిదాపు 2 మైళ్ళు రావలసి వస్తుంది. యీ రెండు మైళ్ళు పొడవునా రోడ్డు బాగాలేకపోవటం మూలాన, రైల్వేలైనుదాటి రావలసి వచ్చుచున్నందువల్లా చాలా ఇబ్బంది కలుగుతున్నది. కాబట్టి యీ యిబ్బంది నివారణకు పురపాలక సంఘం వెంటనే రోడ్డును శివనగర్‌నుండి రైల్వే రోడ్డుకు అడ్డంగా నిర్మించాలని కోరబడింది". పురపాలక సంఘ అధ్యక్షులు ఈ ప్రాంత అభివృద్ధికి తగిన చర్యలు తీసుకొనబడగలవని హామీ యిచ్చినట్లు కూడా తెలుస్తున్నది.

(స్వ. వి.)

వివేకవర్ధిని విద్యా సంస్థ స్వర్ణోత్సవం

ఈనెల 17 వరకు నిర్వహణ

హైద్రాబాద్, అక్టోబరు 8

భారత రిపబ్లిక్ ఉపాధ్యక్షులు డాక్టరు ఎస్. రాధాకృష్ణన్ గౌలిగూడాలోని వివేకవర్ధిని బాలుర హైస్కూలు ఆడిటోరియమ్‌లో ఈనెల 10వ తేదీ సాయంత్రం 6 గంటలకు వివేకవర్ధిని విద్యాసంస్థ స్వర్ణోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు. 17వ తేదీవరకు ఈ స్వర్ణోత్సవం జరుపబడగలదు

హత్య, ఆత్మహత్య

నెల్లూరు, అక్టోబరు 8

సెప్టెంబరు 29వ తేదీ సాయింత్రం పెన్నానదీ తీరాన ఒక హత్య జరిగింది

కోవూరుకు చెందిన నరసమ్మ అనే ఆమెను మామిడయ్య అనే వాడు హత్యచేసి తరువాత ఆత్మహత్య చేసుకొన్నాడు. ఆమె అతని ప్రియురాలే అయినా యిటీవలగా అతనిని విడిచిపెట్టినదని చెప్పబడుతున్నది.

యు. పి. వరదలలో మరో ౨౦ మంది దుర్మరణం

అధిక వర్షాలకు అనేక యిండ్లు ధ్వంసం

లక్నో, అక్టోబర్ 8

ఉత్తరప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలలో కురిసిన తీవ్రవర్షాలఫలితంగా నదులుపొంగి సుమారు 20 మంది చనిపోయారు. సుమారు 15 పశువులు చనిపోయాయి. పంటలకు, యిండ్లకు తీవ్రనష్టం సంభవించినది.

మైనపూరి జిల్లా నుండి పంపిన వార్తల్నిబట్టి గతవారంలో అధికవర్షాలకు ఖరీఫ్ పంటలకు విపరీతంగానష్టం సంభవించినట్లు తెలుస్తున్నది. మొత్తం 186,000 ఎకరాలభూమి మునిగిపోయింది. 254 గ్రామాలు మునిగిపోయినవి 2847 యిండ్లు కూలిపోయినవి. సుమారు 61,000 మంది నిరాశ్రయులైనారు. ఈజిల్లాలో మరో 14 గురు మనుష్యులు చనిపోయారు.

త్రివ్వకం ప్రమాదంలో 9 మంది దుర్మరణం

బెల్గాం, అక్టోబర్ 8. కాల్దేగుడి అడవిలో రెండురోజులక్రితము ఒక త్రివ్వకంలో సుమారు 9 మంది చనిపోయారు. అందు 7 గురు స్త్రీలు, ఇద్దరు బాలురు ఉన్నారు. వారు త్రవ్వకంపనిలో నిమగ్నమైఉండగా ప్రమాదం జరిగి వారిపై మట్టిపడి అందు కూరుకొనిపోయారు.

ప్రజా సంక్షేమానికి తోడ్పడే రోటరీ క్లబ్‌లు

హషమ్ ప్రేమ్‌జీ ప్రసంగం

(స్వ. వి.)

వరంగల్, అక్టోబర్ 8

వరంగల్లు రోటరీ క్లబ్బు వారు ఏర్పాటుచేసిన డిన్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తూ, జిల్లా రోటరీ క్లబ్బు గవర్నర్ శ్రీ యం. హెచ్. హషమ్ ప్రేమ్‌జీగారు, మోటరీ వ్యవస్థ పెట్టుబడి దారీ వర్గానికి కాని అమెరికావారికి కాని సంబంధించినది కాదని అన్నారు. యీ వ్యవస్థ పూర్తి మానవ అభివృద్ధి వికాసములకై మొత్తం ప్రపంచమంతటా పని చేస్తున్నదని అన్నారు. రోటరీ క్లబ్బు యొక్క సభ్యుల ద్వారా వివిధ మనస్తత్వాలుగల వ్యక్తులను సమీకరించి వారిలో ఐక్యతను పెంపొందించటమే, దీని ముఖ్య ఆశయమన్నారు.

సోదర భావం, సహనం, శాంతి ప్రజలలో పెంపొందించుటకు యీ సంస్థ చాలా బాగా పనిచేస్తున్నదనటంలో సందేహంలేదన్నారు. కొంత మంది యిదికేవిటిలిస్టులు మరియు అమెరికనుల సంస్థ యనటం ఏమీ బాగాలేదని అన్నారు. ఈ వ్యవస్థ మొత్తం ప్రపంచంలో 129 మంది విద్యార్థుల చైదువులకుగాను ప్రతి సంవత్సరం 2 కోట్ల రూపాయలను ఖర్చుచేయుచున్నదన్నారు.

ముఖ్యంగా ప్రజలను గురించి మాట్లాడుతూ, యీ సంస్థ బహుళ ప్రజానీకాకి తోడ్పడాలని కృషిచేయాలని కోరినారు. రోటరీ మెంబర్లు యీ విషయంలో తగినంత శ్రద్ధతీసుకొనవలయునని కూడా అన్నారు.

ఈ సమావేశానికి శ్రీ నర్సింహమూర్తి, వరంగల్లు రోటరీ క్లబ్బు అధ్యక్షులు, అధ్యక్షత వహించారు. శ్రీ కె. విఠల్ రావుగారు, కార్యదర్శి నివేదిక చదివి ధన్యవాద సమర్పణంచేసినారు.

మున్నుందు శ్రీ కె. వి. చారిగారు శ్రీ హషమ్ ప్రేమ్‌జీగారిని పరిచయంచేస్తూ వారి నిస్వార్థ సేవను కొనియాడినారు.

ఆహూతుల పక్షంనుండి శ్రీ యం. నిరాంజోర్డిన్, డి. ఐ జి. వరంగల్లుగారు, మాట్లాడుతూ రోటరీ సంస్థ ప్రజల అభివృద్ధికై చాలా పాటుపడుతున్నదని అన్నారు. ఇటువంటి సంస్థలు ప్రజా సౌకర్యంకొరకు పనిచేయుట చాలా అవసరమన్నారు కూడా.

శ్రీ క్రోవి సత్యనారాయణశాస్త్రికి సన్మానం

హైద్రాబాద్, అక్టో 8

ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు శ్రీ క్రోవి సత్యనారాయణశాస్త్రికి సోమవారం సాయంత్రం శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయంలో జరిగిన ఉత్సవంలో సన్మానం జరిగింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టున్యాయమూర్తి శ్రీ రంగనాథంశెట్టి అధ్యక్షత వహించారు.

శ్రీ నోరి నాగభూషణం శ్రీక్రోవి సత్యనారాయణగారి సంగీత పద్ధతిని ప్రస్తుతించారు.

నగరంలోని ఒక సంగీత పరిషత్తు తరపున రు. 450 గల పర్సు ఆయనకు బహూకరించబడింది. న్యాయమూర్తి యీ సందర్భంలో ప్రసంగిస్తూ విద్వాంసుల్ని, ప్రముఖ కళాకారుల్ని సన్మానించడం ప్రశంసనీయమన్నారు. శ్రీ వీరయ్య చౌదరిగాన కచ్చేరీతో ఉత్సవం ముగిసింది.

హైద్రాబాదు రోటరీక్లబ్ 9వ వార్షికోత్సవం

హైద్రాబాద్, అక్టోబరు 8

హైద్రాబాదు రోటరీక్లబ్ 9 వ వార్షికోత్సవం సందర్భంగా చక్కని విశోద కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

రోటరీక్లబ్ తొలిసమావేశం 1949 సెప్టెంబర్ 12వ తేదీన జరిగింది. క్లబ్ వివిధ రంగాలలో చేసిన కృషిని ఉపాధ్యక్షుడు శ్రీ భావనాని వివరించారు.

కమలాభండారీ, పద్మావాల్మికోత్సవ రొట్టెను కోశారు. మహిళాకళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థిని కుమారి లత చక్కని పాటలు పాడింది. అఖిల భారత యువజనోత్సవం (ఢిల్లీ)లో శాస్త్రీయ సంగీత పోటీలో హైద్రాబాదు తరపున పాల్గొనడానికి ఆమె ఎన్నుకోబడింది. కార్యక్రమాలకమిటి అధ్యక్షుడు శ్రీ కరీం వందన సమర్పణం చేశారు.

కాశీవిశ్వవిద్యాలయంలో పరిస్థితి

మూసివేసినందుకు విద్యార్థుల తీవ్ర నిరసన

కాశీ, అక్టో 8

కాశీ హిందూ విశ్వవిద్యాలయాన్ని వేటినుండి మూసివేసినందుకు నిరసనగా విద్యార్థులు అక్టోబర్ 15వ తేదీన ప్రదర్శనలు జరపాలని నిర్ణయించారు.

విశ్వవిద్యాలయాన్ని మూసివేయాలనే నిర్ణయాన్ని నిరసిస్తూ నిన్న జరిగిన విద్యార్థుల సమావేశం ఒక తీర్మానంచేసింది. విద్యార్థులపై చేసిన ఆరోపణల్ని ఉపసంహరించుకోనైనా ఉపసంహరించుకోవాలి లేకపోతే రిజిస్ట్రార్ తన పదవికి రాజీనామా యివ్వాలని వారు మరో తీర్మానం చేశారు.

వైస్-ఛాన్సలర్ శ్రీ వి.ఎస్. ఝా ఒక ప్రకటనలో విశ్వవిద్యాలయం శాంతియుతంగా మూతపడేట్లు సహకరించవలసిందిగా అన్ని వర్గాలవారికి విజ్ఞప్తి చేశారు.

సంతాన నిరోధం అవివాహితలకు మాత్రమేకాదు

మధ్యతరగతి కుటుంబాలకు చాల అవసరమని వివరణ

మచిలీపట్నం, అక్టోబర్ 8

మచిలీపట్నం ప్రభుత్వ కేంద్ర ఆసుపత్రిలోని కుటుంబ నియంత్రణ విభాగానికి ఇన్‌ఛార్జిగా ఉన్న కుమారి శేషి రాజామణి రోటరీక్లబ్ సమావేశంలో సంతాన నిరోధాన్ని గురించి ప్రసంగిస్తూ కుటుంబ నియంత్రణ వలన కుటుంబం సుఖ్యాభావ వాతావరణంలో అభివృద్ధి చెందుతుందనీ, వంశపారంపర్యా వచ్చే రోగాలు నిరోధించబడుతాయనీ అన్నది. సాంస్కృతిక, ఆర్థిక, సాంఘిక రంగాలలో అభివృద్ధికి కుటుంబవధకం దోహదంచేస్తుందన్నది. సంతాన నిరోధం వారశాంతలకు, అవివాహిత స్త్రీలకు, విధవలకుమాత్రమే ఉద్దేశించబడిందనుకోవడంపొరబాటనీ, అది మధ్యతరగతికుటుంబాలకేయింకా ఎక్కువ ప్రయోజనకరమనీ ఆమె అన్నది.

పిల్లలు మనకు యిష్టమైనప్పుడు కలిగేటట్లు చేసుకోడమే కుటుంబ నియంత్రణ ఆశయం. ఆమె వివిధ సంతాన నిరోధ

రేడియో

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

శుక్రవారం, అక్టోబర్ 10

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమ వివరణ (తెలుగు, ఉర్దూ), 6-40 భక్తిరంజని (విజయవాడనుండి కిలే), 7-00 హైదరాబాద్ బి వలె, 8-15 హిం-వా, 8-30 స్తోత్రత్రయీ లక్ష్మీనరసింహశాస్త్రి ప్రసంగము (హిందీ) 8-45 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 హైదరాబాద్ బి వలె 1-00 స్త్రీసంసార్ (హిందీ) 1-30 ప్రభావతీ ముషీఫ్: హిందూస్థానీ గాత్ర సంగీతము 1-50 హైదరాబాద్ బి వలె 2-10 ఉ-వా, 2-20 సుగమ్ సంగీత్ (భ), 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హైదరాబాద్ బి వలె, 6-15 ఉర్దూ సంచిక 6-45 సుగమ్‌సంగీత్ (భ) 7-00 హైదరాబాద్ బి వలె, 7-15 గాంధీ చర్చ (ఉర్దూ) 7-30 హైదరాబాద్ బి వలె 9-15 ఉ-వా, 9-30 హైదరాబాద్ బి వలె 10-00 ప్రభావతీ ముషీఫ్: హిందూస్థానీ గాత్ర సంగీతము 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాదు- బి.

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు- ఎ వలె, 7-00 తె-వా, 7-15 బి. చెల్లాయి: వీణ 7-40 గాంధీచర్చ 8-00 అం-వా, 8-15 హైదరాబాదు ఎ వలె, 8-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 లలిత్ సంగీత్ (భ), 1-00 బి. చెల్లాయి: వీణ 1-30 హైదరాబాద్ ఎ వలె, 1-50 తె-వా, 2-00 వీణ: నిలయ విద్వాంసులు 2-30 హైదరాబాద్ ఎ వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు- ఎ వలె 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామలక్ష్మి మహిళాకార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము రంగుల రాట్నం 7-30 కర్ణాటక సంగీతము 9-00 అం-వా, 9-15 అతిథి సత్కారము వాటిక సమాప్తి.

రచన: పి. వి. రామచంద్రమూర్తి 9-30 లలిత్‌సంగీత్ [భ], 10-00 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీటర్లు (340 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత యం, 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని: నిలయ విద్వాంసులు 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ వలె 7-40 గాంధీ చర్చ, భజనావళి 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 గానలహరి [భ], 1-30 సుగమ్‌సంగీత్ [భ], 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 కె.వి రెడ్డి: వయొలిన్ 2-20 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము: రంగుల రాట్నం 7-30 కథ, జయలక్ష్మి ఎం. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్ పాలఘాట్ కె. కృష్ణమణి: మృదంగము, కె.ఎం. వైద్యనాథన్: ఘటం (అహూతులైన శ్రోతలకులసమక్షమున) 9-00 అం-వా 9-15 నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 9-30 లలిత సంగీత్ (భ), (హైద్రాబాద్‌నుండి రిలే) 9-50 కె.వి. రెడ్డి: వయొలిన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సీతారాం మైకాగని కార్మికుల సమ్మె విరమణ

నెల్లూరు, అక్టో 7

ఇక్కడికి సమీపంలోగల కాలిచేడులోని సీతారాం మైకాగనుల కార్మికులు 27 రోజులనుండి చేస్తున్న సమ్మెను నేటి ఉదయం విరమించుకొన్నారు.

నిన్న సాయింత్రం గూడూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ మైకా పనివారి సంఘ కార్యవర్గ సమావేశం సమ్మెను విరమించాలనే నిర్ణయాన్ని గైకొన్నది.

సెప్టెంబర్ 11 నుండి పనివారు సమ్మెచేస్తున్నారు. తొలగించబడిన వారి నందరినీ తిరిగి చేర్చుకోవాలని వారు కోరారు.

ఈ లోగా ప్రవర్తన సరిగాలేదని మేనేజిమెంటు 14 గురినితొలగించినది.

వ్యవసాయ పశువైద్య కళాశాలల పాఠ్య గ్రంథాలు

భారత వ్యవసాయ పరిశోధన సంస్థ ప్రచురించాలని సిఫారసు

న్యూఢిల్లీ, అక్టోబరు 8

వ్యవసాయ, పశువైద్య కళాశాలల విద్యార్థులకు ఉపయోగించే పాఠ్య గ్రంథాలను ప్రచురించడానికి 5 లక్షల రూ. లతో ఒక నిధిని ఏర్పాటు చేయాలని భారత వ్యవసాయ పరిశోధనల సంస్థశాలూకు ప్రచురణల సంఘం సిఫారసుచేసింది. ఈ సంఘం గతశుక్రవారంనాడు న్యూఢిల్లీలో భారత వ్యవసాయ పరిశోధనసంస్థ ఉపాధ్యక్షులు డాక్టర్ యం. యస్. రన్‌ధ్వా అధ్యక్షతన సమావేశమైంది.

ప్రస్తుతం యీ పాఠ్య గ్రంథాలలో హెచ్చుభాగం విదేశ రచయితలచేత రచించబడి, ఇతర దేశాలలో ప్రచురణ అవుతున్నాయనీ, వాటి ఖరీదుకూడ హెచ్చుగా వుండడంవల్ల సామాన్య విద్యార్థులు కొనలేక పోతున్నారనీ, అంతేగాక ఆ గ్రంథాలలోని విషయాలుభారత దేశ పరిస్థితులకు ఎక్కువ అనుగుణంగాలేవనీ డాక్టర్ రన్‌ధ్వా వెల్లడించారు.

వివిధ వయోవర్గాలకు చెందినబాలలకుగాను వ్యవసాయ విషయాలపై కథల పుస్తకాలను, వాచకాలనుప్రచురించాలనికూడా యీ సంఘం సిఫార్సు చేసింది. భారత వ్యవసాయపరిశోధనసంస్థ జరిపిన పరిశీలనలనుబట్టి యిట్టి గ్రంథాలు దేశంలో ప్రచురణ కావడంలేదని తెలిసింది.

వ్యవసాయం, తోటలకు సంబంధించిన మొక్కల వృక్షశాస్త్ర సంబంధమైన పేర్లకు, ఆంగ్ల భాషలోని పేర్లకు ప్రత్యామ్నాయ హిందీ పదాలుగల గ్రంథాన్ని ప్రచురించాలనీ, నీటిపాచిని గురించి వైజ్ఞానిక సంబంధమైన ప్రత్యేక వ్యాసాలను ప్రచురించాలనీ, పంట తెగుళ్ళు వ్యాధులు వాటి నివారణకు సంబంధించిన సమాచారం వ్యవసాయ కలాపాలకు సంబంధించిన సమాచారంగల గ్రామస్థుల పంచాంగాలను డైరీలను ప్రచురించాలనికూడ యీ సంఘం సిఫార్సు చేసింది.

ప్రచురణ సంఘంచేసిన యీ సిఫార్సులు వచ్చే నెలలో జరిగే భారత వ్యవసాయ పరిశోధనసంస్థ సర్వసభ్య సమావేశంలో చర్చకు రాగలవు.

బనారస్ హిందూ విశ్వవిద్యాలయం మూసివేత

న్యూఢిల్లీ, అక్టో 8

బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నేటినుండి కాలవ్యవధి లేకుండా మూసివేయబడుచున్నది. విద్యార్థులలో పెరిగిపోయిన క్రమశిక్షణా రాహిత్యంవల్లనే ఇట్టి పరిస్థితి ఏర్పడినది.

బనారస్ విశ్వవిద్యాలయ విద్యార్థులు ఈ సందర్భంగా నేడు నల్లి జెండాల దినమును జరుపుచున్నారు.

తెలంగాణకు పోస్టుగ్రాడ్యుయేటు కళాశాల

మేడిచల్ తాలూకా రాజకీయ మహాసభ అభ్యర్థన

మేడ్‌చల్, అక్టోబరు 8

దాతారుపల్లి గ్రామములో అక్టోబరు 7న మధ్యాహ్నము జరిగిన మేడిచల్ తాలూకా రాజకీయమహాసభకు హోంమంత్రి శ్రీ కె- వి- రంగారెడ్డి ప్రారంభోత్సవము సలిపిరి. ఈ సభకు తాలూకా వివిధ గ్రామములనుండి ప్రతినిధులు వచ్చిరి. సభ శ్రీ చీదు గోపాలరెడ్డి అధ్యక్షతలో జరిగెను ప్రారంభోపన్యాసములో శ్రీ రంగారెడ్డి, యీతాలూకా సర్కారు భాగముగనుండి యిదివరలో వెనుకబడియున్నదనియు నేడు ప్రజలు తాలూకా అభివృద్ధికి పూనుకొనుట అభినందనీయమనియు, తాలూకావసరములను తాము ప్రత్యేక సానుభూతితో పరిశీలించి ప్రభుత్వము తరపునుండి చేయదగు సహాయమును లభింపచేయుదుమని హామీయిచ్చిరి. రాజకీయ మహాసభలో ఆమోదింపబడిన ముఖ్య తీర్మానములివి:

1 మేడిచల్‌నకు విస్తృతము చేయబడిన విద్యుచ్ఛక్తి స్కీము యీ ప్రాంతము వ్యవసాయ పారిశ్రామికాభివృద్ధుల దృష్ట్యా త్వరలో పూర్తి చేయబడవలెను.

2 ప్రస్తుతము మేడిచల్‌లో నున్న ప్రభుత్వ బేసిక్ శిక్షణా కేంద్రమును, ఆంధ్ర ప్రాంతములో పెంటపాడువలె తెలంగాణా ప్రాంతమునకు పోస్టు గ్రాడ్యుయేటు బేసిక్ శ్రేయినింగు కళాశాలగ 'అప్‌గ్రేడు' చేయబడవలెను.

3 మేడిచల్‌లో సహకార పాల ఉత్పత్తి క్షేత్రమును స్థాపింపవలెను.

4 పూర్వము మేడిచల్ తాలూకాలోనుండి పిమ్మట గజ్వేలు తాలూకాలో విలీనమైన కొన్ని గ్రామములను తిరిగి యీ తాలూకాలో చేర్చవలెను

5 మేడిచల్ తాలూకా మున్సిఫ్ కోర్టును హైదరాబాదు నగరమునుండి మేడిచల్‌కు ప్రభుత్వం మార్చవలెను

6 హెచ్చుచున్న ప్రయాణీకుల సంఖ్య దృష్ట్యా, హైదరాబాదునుండి నిజామాబాదుకు పూర్వము నడచుచుండెడి ప్యాసింజరు రైలు యిప్పుడు తిరిగి ప్రవేశపెట్టుమని సెంట్రల్ రైల్వే అధికారులను సభ అర్థించుచున్నది.

ప్రాచీన దేవాలయాల శిల్పసంపద

సర్వే కార్యక్రమం పురోగతి

న్యూఢిల్లీ, అక్టోబరు 8

ఇండియాలో ప్రాచీన దేవాలయాల శిల్పాన్ని గురించి క్రమబద్ధమూ సమగ్రమూ అయిన పరిశీలన జరుగుతోంది. ఈ కార్యక్రమం అప్పుడే చాలావరకూ పురోగమించింది. భారత ప్రభుత్వ పురావస్తుశాఖవారు 1955వ సంవత్సరాంతంలో దేవాలయ సర్వే ప్రాజెక్టు నొకదానిని ప్రారంభించారు. ఈశాఖ తాజా నివేదికనుబట్టి, ఉత్తర భారత దేశంలోని దేవాలయ సర్వే ప్రాజెక్టు సూపరింటెండెంటు మధ్య భారతంలోని గుప్తకాలపు దేవాలయాల సర్వేను పూర్తిచేశారని, క్రీ శ. 400-800 మధ్య కాలంనాటి ఉత్తర భారతదేశంలోని దేవాలయాల సర్వే యిటీవల ప్రారంభించారనీ తెలుస్తున్నది. మధ్యభారతంలోని ప్రతిహార కచ్ఛపఘాల దేవాలయాల సర్వేకూడ జరిగింది. పరమర, కలచూలి దేవాలయాలను గురించి ప్రస్తుతం సర్వే యింకా సాగుతోంది.

రాజస్థాన్‌లోని చితోలిఘం, ఝుంఝున్, ఏకలింగ, కుంభాలియా, బెల్పారా, రణక్‌పూర్ దేవాలయాలను గురించి, గుజరాత్, సౌరాష్ట్రాలలోని చాళుక్య దేవాలయాలను గురించి, అజంతా, ఎల్లోరాలలోని గుహాలయాలను గురించి, బీజపూర్ జిల్లాలోని బాదామి ఐహోలే, పట్టడకల్, మహాకుటేశ్వరలలోని దేవాలయాల గురించి సమగ్రమైన పరిశీలన జరిగింది. ఈ చివర పేర్కొన్న దేవాలయాల పరిశీలనవల్ల ఔత్తరాహిక, దక్షిణాత్య శైలులు రెండూ ఒక ప్రాతిపదికనుండి ఉద్భవించాయని, దరిమలాని క్రమంగా వాటికి వేర్వేరు విలక్షణాలు ఏర్పడ్డాయనీ నిరూపితమయింది.

చోళ, పాండ్య రాజ్యాలనాటి ముత్తరైయార్ల పాండ్యుల గుహాలయాల పరిశీలనవల్ల అవి పల్లవులు నిర్మించిన గుహాలయాలకు విభిన్నమైనవనీ, అంతేగాక ముత్తరైయార్ల, పాండ్యుల గుహాలయాలు పరస్పరంకూడా విలక్షణ సమన్వితమైనవనీ కూడా తేలింది.

మదురై, తిరుచనాపల్లి జిల్లాలలోని గుహాలయాలనూ, పుదుక్కోటై ప్రాంతంలోని గుహాలయాలనూ కూడా సర్వే జరిపారు. రామనాథపురం, తిరునల్వేలి, కన్యాకుమారి జిల్లాలలో యింకా మిగిలిన గుహాలయాలనుకూడా సర్వే జరిపి వాటివివరాలతో ప్రత్యేక కరపత్రాలు ప్రచురిస్తారు.

హింసపట్ల పాశ్చాత్యులలో జుగుప్స

శ్రీజయప్రకాశ్ నారాయణ్ ప్రసంగం

కొత్తఢిల్లీ, అక్టోబర్ 8

"పోలెండులో జరిగిన విధ్వంసకాండ చూసి నాహృదయం కంపించిపోయింది. అస్విట్జులోని నిర్బంధ శిబిరంలో లక్షలాది ప్రజలు ఆహుతిచేయబడ్డారు. నేడెక్కడ శిథిలమైన ఒక విషవాయు మందిరాన్ని కూడా చూశాను. హింసవల్ల కలిగే ఫలితాలు ఎంత దారుణమైనవో నాకప్పుడు తెలిసివచ్చింది. దానితో అహింసా విధానమే పరాయణమనే నాదృఢ్యాసం మరింత దృఢమైంది" అని ఇటీవల ఆకాశవాణి జాతీయ కార్యక్రమంలో ప్రసంగిస్తూ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు. "వియన్నాలో హంగెరీ విద్యార్థులతో గోష్ఠి నన్ను కదిలించివేసింది ఈయువకులు హింసామార్గం విరుపయోగమని గ్రహించారు సోవియట్ రష్యాను హింసతో ఎదుర్కొనడం సాధ్యంకాదు. అహింసా విధానాన్ని గురించి తెలుసుకోవాలని వారు చాలా ఆతురతతో ఉన్నారు. తమ దేశానికి అహింసా మార్గాన విముక్తి కల్పించడం ఎలాగో చెప్పుమని వారుకోరారు."

సామ్యవాద సాధనలో నైతిక దృక్పథాన్ని అవలంబించవలసిన ఆవశ్యకతనుగూర్చి ప్రస్తావిస్తూ, శ్రీజయప్రకాశ్ ఇలాఅన్నారు:- "సామ్యవాదం యొక్క భౌతిక లక్ష్యాలు కొంతవరకు సిద్ధించాయిగాని ఆధ్యాత్మిక లక్ష్యాలు మాత్రం తమకు అందనిమాగానివండ్లుగానే ఉండిపోయాయని పశ్చిమ జర్మనీలోను ఆస్ట్రియాలోను ముఖ్యంగా బ్రిటన్‌లో సోషలిస్టు వర్గాలు గుర్తించాయి. ఈలక్ష్యాలను అందుకోవడం ఎలాగా అని వారు తీవ్రంగా ఆలోచిస్తున్నారు. ఈసమస్యతో తలపట్లు పడుతున్న అనేక మందిని నేను సమావేశపరచి వారిని ఒక బృందంగా ఏర్పాటు చేయగలిగాను. ఈబృందం సత్ఫలితాలను సాధించగలదని ఆశిస్తున్నాను."

అణు యుద్ధాన్నిగూర్చి ప్రస్తావిస్తూ ప్రపంచంలో మహాసంగ్రామమేదీవచ్చే అవకాశంలేదనీ ఇక్కడా, అక్కడా ఏవైనా చిల్లర యుద్ధాలు జరిగితే జరుగవచ్చుననీ ఒకవేళ అటువంటి యుద్ధాలు జరిగినా, వాటిని ఐక్యరాజ్య సమితి అదుపులో పెట్టగల్గుతుందనీ అన్నారు. అంతర్జాతీయ సహకారం అభివృద్ధిఅయి, వెనకబడిన దేశాలు పురోగమించినకొద్దీ, తటస్థ దేశాల సంఖ్య వృద్ధి అయినకొద్దీ, శాంతిసుస్థిరమై అణుయుద్ధ ప్రమాదం అంత కంతకు అంతర్హితమైపోతుందన్నారు.

యూరోపీయ దేశాలపైభూదానం యొక్క, గాంధీ ఆశయాలయొక్క ప్రభావాన్నిగురించి ప్రస్తావిస్తూ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇలా అన్నారు: భూదానంగురించి తెలుసుకోవాలని చాలామంది తహతహలాడుతున్నారు ఇండియావంటి ఆధ్యాత్మిక దేశంలో ఇటువంటివిసాధ్యమౌతాయిగాని పారిశ్రామికంగాను సాంకేతికంగాను పురోగమించిన తమదేశాలలో సాధ్యంగావని వారి అభిప్రాయం. అయితే ఈరంగాలలో కూడా ప్రయోగాలు జరపవచ్చునని వారు అంగీకరించారు. ఈదేశాలలో కొన్ని పరిశ్రమలు లేదా వ్యాపార సంస్థల యజమానులు తమకుఖామై వాటిపై హక్కు వదులుకుని ఆ సంస్థలలోని కార్మికులకు లేదాఉద్యోగులకువాటిని అప్పగింతపెట్టిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. అయితే ఇది గాంధీజీ ప్రభావంవల్లకాక క్రైస్తవ మత ప్రభావంవల్ల జరిగింది. అట్లా అని యూరప్‌లో గాంధీమహాత్మునిప్రభావం సోకలేదనడానికి లేదు. దక్షిణ ఫ్రాన్సులో ఒక రోమన్ కథోలిక్ మత గురువు గాంధీజీ ఆశ్రమంవంటి ఆశ్రమాన్నే ఒకదానిని నడుపుతున్నారు 1930 లో గాంధీజీని ఆయన సందర్శించినప్పుడు ఆయనకు గాంధీజీ శాంతిదాస్ అనే పేరుపెట్టారు.

విదేశంలోని భారతీయ విద్యార్థులనుగూర్చి ప్రస్తావిస్తూ వారిని విదేశాలకు పంపేముందు ఆయాదేశాల సంస్కృతినిగురించి స్వదేశ సంస్కృతిని గురించి వారికి వివరంగా బోధించాలని సూచించారు.

గృహ వసతినిగూర్చి జాతీయ రూపక కార్యక్రమం

హైద్రాబాద్, అక్టోబర్ 8

ఆలిండియా రేడియో హైద్రాబాద్ కేంద్రం అక్టోబర్ 9 వ తేదీ రాత్రి 9-30 నిముషాలకు జాతీయ రూపక కార్యక్రమం 'అప్నా ఘర్' శీర్షికక్రింద గృహవసతిని గూర్చి మరాటిలో పి. ఎల్. దేశ్‌పాండే వ్రాసిన ఫీచర్‌ను తెలుగులో ప్రసారం చేయగలరు.

ఈ కార్యక్రమాన్ని విజయవాడ మద్రాస్ కేంద్రాలు గూడా రిలే చేస్తాయి.

పోలీస్ ఆటల పోటీలు

వరంగల్, అక్టోబర్ 8

మొన్న సాయంత్రం వరంగల్లు జిల్లా పోలీసు ఆటల పోటీలు సమాప్తమైనవి. యీ సందర్భంలో ఏర్పాటు చేసిన సమావేశములో ప్రసంగిస్తూ వరంగల్ జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ప్రహ్లాద్ సింగ్ గారు, ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం ఇదే ప్రథమసారిగా జిల్లా ఆటల పోటీలు జరుగుటమని అన్నారు. మొదట ఒకసారి శ్రీ నాయర్‌గారి కాలంలో జరిగినవనీ ముందు ముందు యింకా బాగా జరుపుటకు చర్యలు తీసుకొనబడగలవని సూచించారు. యీ సమావేశమునకు డి. ఐ. జి. శ్రీ షిరాజొద్దీన్ గారు అధ్యక్షత వహించారు. శ్రీమతి షిరాజొద్దీన్‌గారు బహుమతులను పంచినారు. పి. టి. మరియు టార్చిలైట్ టాటూ విన్యాసాలతో ఈపోటీలుసమావేశం ముగించబడినవి.

కలరా వ్యాధి

డా॥ సంఘీ, వరంగల్లు జిల్లా ఆరోగ్య శాఖాధికారి మా విలేఖరితో మాట్లాడుతూ, గత నెల చివర వారంలో కలరా రెండు గ్రామాలలో 9 మందికి సోకి అందు ఆరుగురు చనిపోయినారని తెల్పినారు. వరంగల్లు జిల్లాలో గత 8 వారాలుగా ఉన్న "కలరా" ఉద్ధృతం పూర్తిగా తగ్గిందని కూడా తెల్పినారు.

మాడిక్యమ్మ మరియు నారాయణదాసు అనే యిద్దరికి వరంగల్లు అసిస్టెంటు సెషన్సు జడ్జి శ్రీ యల్. జగదీశ్వరరావుగారు యేడు సంవత్సరముల కఠిన శిక్ష రు. 50 జుర్మానా విధించుతూ తీర్పునిచ్చారు. జుర్మానా చెల్లించని పక్షంలో ఒక నెల శిక్ష అదనంగా విధించారు కూడా. ప్రాసిక్యూషన్ వారి కథనం ప్రకారం వీరిద్దరూ కలసి ఇండియన్ కరెన్సీ దొంగ నోట్లను తయారు చేశారట.

చెర్వుల మరమ్మతు

శ్రీ శేషాచార్, డివిజనల్ ఇంజనీరు, ఇరిగేషన్ బ్రాంచ్ మా విలేఖరితో మాట్లాడుతూ యీ సంవత్సరం భారత ప్రభుత్వం చెర్వుల మరమ్మతులకుగాను 5 వేలనుండి 7 వేలవరకు లోన్ సబ్సిడీ పెంచిందన్నారు. మొత్తం జిల్లాలో 929 కుంటలు చెర్వులు తెగిపోయినవంటూ వాటిని రింగ్ బండ్లు వేసి శాశ్వాతాలికంగా మరమ్మతుచేసినామనీ, వక్కా మరమ్మతు పైఏర్పాట్లు జరుగుతున్నవనీఅందుకుగాను దాదాపు 10 లక్షల రూపాయలు అంచనా వేయబడిందన్నారు.

వెటరినరి అసిస్టెంట్ సర్జనుల సమావేశం

కొద్ది రోజుల క్రితం హన్మకొండలో ఆంధ్రప్రదేశ్ పశు వైద్య శాఖ అసిస్టెంటు సర్జనుల రెండు రోజుల సమావేశము జరిగినది. యీ సమావేశమునకు డాక్టర్ వి. యల్. నారాయణరావుగారు, స్పెషల్ ఆఫీసర్ "రిండర్ పెస్టు"గారు అధ్యక్షత వహించారు. సమావేశమును ప్రారంభించుతూ, డా॥ ఆనందరావు, జిల్లా పశు వైద్య శాఖాధికారి, "రిండర్ పెస్టు" వ్యాధి నిర్మూలనకు ఏ విధమైన చర్యలు గైకొనవలయునో బోధించారు.

ఈ సమావేశంలో యీ వ్యాధి నిర్మూలనకు ఏయే చర్యలు గైకొనవలయునో చర్చించబడింది.

బోధన్ చక్కెర ఫ్యాక్టరీకార్మిక విజయం

10 వేల మంది కలసి సమ్మె చేయగా మేనేజిమెంటుచే జీతాలకోత ఉపసంహరణ

హైద్రాబాద్, అక్టోబరు 8

10,000 మంది బోధన్ చక్కెర ఫ్యాక్టరీ కార్మికులు ఐక్యంగా శనివారంనాడు సమ్మెచేసి తగ్గించబడిన తమ జీతాలు మళ్ళీ యథాప్రకారం వచ్చేటట్లు చేసుకొన్నారు.

చక్కెర ఫ్యాక్టరీ మేనేజిమెంటువారు వారానికి రు. 80,000 మిగిల్చేటట్లు ఫ్యాక్టరీ క్షేత్రంలోని పనివారి జీతాల రేటును తగ్గించారు కార్మికులు తమ శాంతియుత కృషి విఫలం కావడంతో సమ్మెచేసి మేనేజిమెంటుతో ఒప్పందాన్ని కుదుర్చుకొన్నారు.

శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ 'పదయాత్ర'

హైద్రాబాద్, అక్టోబరు 8

శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్, ఎం. ఎల్. ఏ. శ్రీ జి. దానయ్య (కాంట్రాక్టర్) తదితర కాంగ్రెసు కార్యకర్తలతో కలసి నిన్న అంబర్‌పేట, నల్లకుంట, సూర్యనగర్ ప్రాంతాలలో "పదయాత్ర" జరిపారు.

వారు యీ ప్రాంతాల ప్రజల్ని కలుసుకొని వారియిబ్బందుల్ని తెలుసుకొన్నారు. నీటిసరఫరాను అభివృద్ధి పరచడానికి, వీధిదీపాల్ని ఏర్పాటు చేయించి రోడ్లను మంచిస్థితిలో పరిపోషించడానికి ప్రజలు అభ్యర్థించారు. ఈ విషయమై ప్రయత్నించ గలమని నాయకులు హామీ యిచ్చారు.

7 వ వారము

ఆదర్శలోక్ సమర్పించు

"తీర్థయాత్ర"

(సతీ పూర్ణమాసి పవిత్ర గాథ)

ఇండి తా॥ మహిపాల్, జైమాల, హీరాలాల్.

(ఇండియా లోని 300 పుణ్యస్థలాలుగేవాకలర్ లో చూపబడును)

దర్శకత్వం: ఆదర్శ్. సంగీతం: సురేష్‌తల్వార్.

ప్యాలెస్- హైద్రాబాదు,

రేపటి నుండి

మినర్వా- సికింద్రాబాదు.

(Trupix) ప్రకాష్ పిక్చర్స్ విడుదల)

విజయవంతమైన 14 వ వారము

శ్రీ ప్రొడక్షన్స్

మంచి మనసుకు మంచి రోజులు

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, గిరిజ. రాజసులోచన.

సాగర్ హైద్రాబాదు. రాజేశ్వర్ సికింద్రాబాదు.

మరియు మార్కండేయ-వరంగల్, రామాటాకీస్-కొత్తగూడెం. హనుమాన్-రాయ్‌చూర్.

(CIMA) రాజశ్రీ పిక్చర్స్, రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

మీ కుటుంబములకు అద్భుతమయిన ఆకర్షణ.

పద్మినీ పిక్చర్స్ (మద్రాస్)

సుహాగ్

(నృత్యములు గేవాకలర్ లో గలవు)

తా॥ టి. ఆర్. రాజకుమారి, జమున, శివాజీ గణేశన్.

లిబర్టి హైద్రాబాద్. & యాకుత్ మహల్ హైద్రాబాదు.

నేడు 2 ఆటలు:- 6-30, మరియు 9-30 గం॥

(Cima) చిత్ర డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్.

నేడు మాత్రమే

శోభనాచల "కిలుగుజ్జం"

మినర్వా - సికింద్రాబాద్.

(CIMA)

గోలకొండ పత్రిక

చందా రేట్లు

సంవత్సరమునకు	రు. 27/- లు
అర్ధ సంవత్సరమునకు	రు 14/-
మూడు నెలలకు	రు 7/-
ఒక పత్రిక వెల	7 నయా పైసలు

మూడు నెలలకు తక్కువ కాలమునకు చందా తీసికొనబడదు

మేనేజరు

గోలకొండ పత్రిక.

గొప్ప వేలం అమ్మకము

మూసా బిల్డింగ్, అబిడ్ రోడ్ నందు

1958 అక్టోబర్ 12 వ తేదీ ఆదివారము

హైద్రాబాద్ ప్రముఖ నవాబులు సంపాదించిన మహత్తర వస్తువులు. క్యూరీలు, పాతకైనా మారబుల్ విగ్రహములు కంచు విగ్రహములు, ఇంగ్లీష్ శాకరి, కట్లరి. గాజు సామగ్రి, ఇ. పి. వేర్, పర్షియన్ ఇంగ్లీష్ కార్పెట్లు, పెయింటింగులు, పియానో, సేఫ్‌లు, పెడస్టల్ పంఖాలు మరియు అనేక రకముల విలువగల వస్తువులు, డ్రాయింగ్, డైనింగ్ మరియు బెడ్‌రూములకు తగిన ఉత్తమ ఫర్నీచర్.

అక్టోబర్ 10 వ తేదీనుండి తనిఖీ చేసుకోవచ్చును.

జె. మూసా అండ్ సన్స్,

మూసాబిల్డింగ్, అబిడ్‌రోడ్, ఫోన్. నెం. 4849.

మొట్టమొదట అమృతాంజనము పెయిన్ బామ్ వాడి చూడండి

9 లో 7 రకాల బాధలను లాగిపారవేస్తుంది!

అమృతాంజన్ లిమిటెడ్ మద్రాసు-4 బొంబాయి-1 — కలకత్తా-1

EVEREST

AL.58.6 TL

అద్భుతమైన 4 వ సంయుక్త వారము

ఫిల్మ్ స్థాన్ వారి

హం భి- కుచ్- కమ్- నహి

(గేవాకలర్ చిత్రము)

తా॥ అమిత, రంజన్, సుమిత్ర, మంజు, రాజ్‌కిషోర్.

దర్శకత్వం: రామన్‌లాల్ దేశాయ్. సంగీతం: ఎస్. డి. బర్మన్.

దిల్‌షాద్ హైద్రాబాద్. & అజంతా సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు; 6-30 మరియు 9-30 గం॥

(CIMA) ఫిల్మ్ స్థాన్ రిలీజ్.

హైద్రాబాద్ రాక

మీ బాధా నివారణకొఱకు సంప్రదించండి.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి. ప్రపంచ ప్రఖ్యాత ఔషధము.

"నవరత్న కల్ప"

కనిపెట్టినవారు

హైద్రాబాదు నందు ప్రతి నెల 10 వ తేదీన సా॥ 4-0 నుండి 7-30, 27 వ తేదీన సా॥ 4-0 నుండి 7-30 వరకు.

28 తేది ఉ॥ 7-30 నుండి మధ్యాహ్నం 12-30 వరకు.

తాజ్‌మహల్ హోటల్ కింగ్‌కోఠిరోడ్.

(ఫోన్: 5591) నందు కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

గుండెజబ్బు, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, లుకోడర్మా, బోదకాళ్లు, ఉబ్బసము, మొలలు, అతిమరుపు, హిస్టీరియ, అతిమూత్ర వ్యాధి, మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు "నవరత్నకల్ప" వాడండి.

Navaratna Kalpa Pharmacy
Jalandhar City (India)

నేటి మార్కెట్ ధరలు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941

హైద్రాబాదు, అక్టోబరు 8

120 - రోజుల్లో వచ్చేటికి	
కొత్తబియ్యం	57-0-0 61-0-0
సెంబర్లు	58-8-0 62-8-0
పొంబర్లు	67-0-0 70-8-0
మూకలు	66-0-0 68-0-0
వరంగల్ సాం॥	69-0-0 72-0-0
కందులు పెద్దవి	63-0-0 64-0-0
కందులు చిన్నవి	57-0-0 60-0-0
మినుములు	46-0-0 52-0-0
పెసలు	51-12-0 59-5-0
తెల్లం	41-0-0 43-0-0
పెసళ్లు కొ॥	88-0-0 89-0-0
తెల్లజొన్నలు	41-8-0 43 0-0
పచ్చ జొన్నలు	87-0-0 89-0-0
మిరపకాయలు	155-0-0 200-0-0
పసుపు	55-0-0 58-0-0
పుల్లిగడ్డ కొ॥	13-0-0 24-8-0
చింతపండు కొ॥	62-0-0 75 0-0
నల్లవులవలు	63-0-0 64-0-0
తెల్లమువ్వులు	100-0-0 110-0-0
పల్లెలు	40-0-0
కొథమ్ శక్కర (సం॥18)	105-8-0
పెద్దకందిపప్పు	80-0-0 85-0-0
చిన్నకందిపప్పు	75-0-0 78-0-0
పెసరపప్పు	72-0-0 78-0-0
పెసరపప్పు	75-0-0 85-0-0
మినుపప్పు	65-0-0 70-0-0
తంతపిండి	71-0-0
అముదాలు	62-0-0 68-0-0
యేర్రనువ్వులు	99-5-0
యిలాతి కాయచిన్నది	48-0-0
12 రోజుల మణుగు	
అల్లం	7-0-0 8-0-0
పెద్దగడ్డ	11-0-0 13-8-0
వల్కునూనె	18-8-0
ఆలుగడ్డలు	5-0-0

ఈ ప్రకారము యీరోజు యినచు ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పిన కొంపవచ్చును.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

పిద్దంబర్ బజార్, ఫోన్. నెం- 4890

హైద్రాబాదు, అక్టోబరు 8

బంగారం	107-8-0
ఆర్నోక్ ఛీపులు	107-12-0
పవరణ	78-0-0
వెండి 100 కి	186-8-0
చిల్లర తు.18	1-14-0

—....

శిల్పకారుని కృషి ప్రశంస

హైద్రాబాద్, అక్టోబరు 8

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న ప్రభుత్వ లలిత కళల కళాశాల అధ్యాపకుడు గులాం జీలానీ స్టుడియోను సందర్శించి మూడవ సాలార్‌జంగ్ విగ్రహాన్ని తయారు చేస్తున్న జీలానీని అభినందించారు. దీనిని ఎ.ఐ.సి.సి. సమావేశాల సందర్భంలో ప్రధాని నెహ్రూ ఆవిష్కరిస్తారు.

ఆంధ్రకేసరి ప్రకాశం విగ్రహాన్ని తయారు చేయాలనే జీలానీ అభిమతాన్ని ఆయన అభినందించారు.

జానపద కళల పునరుద్ధరణలో బాలల పాత్ర

నీలోఖెరీ అభివృద్ధి కేంద్రంలో జరిగిన ప్రయోగం

న్యూఢిల్లీ, అక్టో 8

కళాభిరుచీ, కళా నైపుణ్యం, రస పిపాస పెద్దల సొత్తు మాత్రమే కాదు. సరైన దారిలో పెట్టి, శిక్షణ యిస్తే పిల్లలుసైతం పెద్దలతో తులతూగగల రనేది నిర్వివాదమైన అంశం.

నీలోఖెరీ అభివృద్ధి కేంద్రంలో యిటీవల 5, 12 సంవత్సరాలలోపు బాలలకు రెండు నెలల పాటు చిత్రలేఖనం, రంగు చిత్రాలు వేయడం, ఆటవస్తువుల తయారీ, కాగితం పనులలో శిక్షణయిచ్చినతర్వాత ఆబాలలు తయారుచేసిన వస్తువులను చూచి ఆ గ్రామంలోని వృత్తి పనివారే గర్వపడ్డారు.

ఈబాలలూ, చుట్టుప్రక్కల గ్రామాలైన సయీద్ పూర్ పూజాలకు చెందిన బాలలు తయారుచేసిన వస్తువులు నీలోఖెరీలో యిటీవల గ్రామీణ బాల కళా ప్రదర్శనంలో ప్రదర్శించడం జరిగింది. స్థానిక సాంఘిక విద్యా కార్యకర్తల శిక్షణ కేంద్రంలోని కళల శాఖవారు ఈ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేశారు.

నీలోఖెరీ బాలలు రూపించిన డ్రాయింగులు, రంగుచిత్రాలలో జానపద కళ ఉట్టిపడుతున్నది. లేత, మృదు రంగుల నుపయోగించి చిత్రాలకు సహజత్వాన్ని చేకూర్చారు. వీరు మట్టితో తయారుచేసిన నమూనాలు, గుడ్డబొమ్మలు, గడ్డిబొమ్మలు కూడా సహజ సౌందర్యంతో విలసిల్లుతున్నాయి.

జానపదకళా పునరుద్ధరణకు ఏర్పాటైన ఈకార్యక్రమం బాలలలో జానపదనృత్యం, సంగీతాలవల్లకూడా అభిరుచినికలిగించింది. సృజనాత్మకకృషిని నిర్వహించడానికి నగరబాలల కున్న అవకాశాలు, సౌకర్యాలు గ్రామప్రాంతాలలోని బాలలకు లేవని గుర్తించి సమాజ విజ్ఞాన శాఖవారు పిల్లలలో కళాభిరుచినీ, రస పిపాసను పెంపొందించడానికి యీ సౌకర్యాలు కల్పించారు.

బాలురదృష్టిని, రస విజ్ఞానం చిత్రకళలవైపు మళ్ళించి, వాటిపట్ల అభిరుచిని, నైపుణ్యాన్ని పెంపొందించడం వల్ల వారికి సాంఘిక, క్రమ శిక్షణ అలవడి బయటివిషయాలలో మంచిగా వ్యవహరిస్తున్నారనీ, గృహాలంకరణ విషయంలో శ్రద్ధ కన్పరుస్తున్నారనీ వారి తల్లితండ్రులేతెల్పారు. గ్రామాలలోని బాలలు నగరబాలలంత పొందికగాను వున్నారు. ఈవిషయం ఇటీవల ఒక సందర్భంలో స్పష్టపడింది, క్రిందటి ఏప్రిల్‌లో సయీద్‌పూర్‌లో కళలు, పత విజ్ఞానాలను గురించి ఒక విద్యార్థి సెమినారు జరిగింది. దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి ప్రతినిధులు ఆగోష్ఠికి వచ్చారు. ఆ గ్రామంలోని మహిళలు బాలలు తయారు చేసిన ఆకర్షణీయమైన అనేక రకాల ఉన్నెత్తు చిత్రాలను యితర నమూనాలను చూచి ఆ ప్రతినిధులు ఆశ్చర్యపోయారు వారు తయారుచేసిన చిత్రాలు, మట్టి నమూనాలు వారి గృహాలకే కొత్త శోభను చేకూర్చాయి. వర్షాకాలం పోయిన తర్వాత వాటిని వారు తిరిగి ప్రారంభిస్తారు.

ఆ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు చెందిన 20మంది బాలలు ప్రతిరోజూ డ్రాయింగులు వేయడానికీ, రంగుచిత్రాలను తయారుచేయడానికీ, మట్టి నమూనాలకు కొంత కాలాన్ని ప్రత్యేకిస్తున్నారు. పొరుగు గ్రామమైన పూజాలో 15 మంది బాలలు ఈకళల పట్ల ప్రత్యేక ఆసక్తితో కృషి చేస్తున్నారు.

ఈ అభివృద్ధి కేంద్రంలోని అనేక యితర గ్రామాలలో కూడా జానపద కళల పునరుద్ధరణకు బాలలు, వయోజనులూ ప్రత్యేక కృషిని జరుపుతున్నారు.

—...

ప్రభుత్వశాఖలు చేసేతవస్త్రాలను కొనే సందర్భంలో యిచ్చిన మినహాయింపులు యావదాంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి 29-5-58 నుండి ఒక సంవత్సర కాలం వర్తించునట్లుగా ప్రభుత్వం ఉత్తరువులు యిచ్చింది.

—

వంద హరిజన కుటుంబాలకు నివాస వసతి

జగిత్యాల, అక్టో 8

జగిత్యాల పట్టణములో గాంధీ జయంతి సందర్భమున 10-10 యకరముల భూమిని భూదానముగా సేకరించి హరిజనుల గృహవసతికి వంచిపెట్టబడినది. ఇచ్చట జరిగిన సమావేశానికి శ్రీ డి. హన్మంతరావు అధ్యక్షత వహించారు. శ్రీ రామ్‌చందర్ రావు, శ్రీ రామకిష్టయ్య దానము ఇచ్చిన దాతలకు ప్రోత్సహించిన భూదాన సమితికి కృతజ్ఞతలు తెలుపుతూ యీ నివాస స్థలానికి "గాంధీనగరం" అనిపేరుపెట్టవలెననికోరారు. సుమారు నూరు హరిజన కుటుంబములకు యీ స్థలములో వసతి కల్పించబడింది.

[ఎ. వి.]



అద్యతన శాలిలో మోటారుకార్లు ఉండేరీతులను ప్రాట్ సంస్థ శాలూకుకొందరు విద్యార్థులు రూపొందించి వాటిని ఆమోదింపచేసే నిమిత్తం జనరల్ మోటార్స్‌కార్పొరేషన్‌కు పంపుతారు.

లేఖావళి

నిడుబ్రోలు, పొన్నూరు పురపాలక సంఘం యెందుకు?

ఆర్యా!

నిడుబ్రోలు, పొన్నూరు గ్రామాలు కలసి యూనియన్‌గా చాలా సంవత్సరములు పనిచేసింది కాని నిడుబ్రోలు, పొన్నూరు పౌరులు పొంతనలేక అభివృద్ధి అంటూ లేకుండాపోయినారు, ఆ పరిస్థితులలో "యూనియన్"నుఅలాగే వుంచుటకంటె ఏగ్రామానికా గ్రామములో ఒక పంచాయితిని నెలకొల్పుకోవడము అవసరమని నిర్ణయించుకొని ఆవిధంగా యేర్పాటు చేసుకున్నారు. అప్పటినుండి ఏ పంచాయతికి ఆ పంచాయతి సౌష్ఠవముతో, సమర్థనీయంగా పని చేయకలగడమేకాక, ప్రజల అవసరాలను తీర్చగలుగుతున్నాయి. నిజానికి నిడుబ్రోలు పంచాయతిలో, యేపంచాయతిలోను జరుగని విధముగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగినవి. అదేవిధముగా పొన్నూరులోకూడా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించ గలిగారు.

ప్రస్తుత పరిస్థితులలో కేంద్రీకరణ పద్ధతులలోగాక వికేంద్రీకరణము పద్ధతులలోనే పరిపాలనసౌష్ఠవంగా ఉండగలదని భావింపబడుచున్నది. అభివృద్ధి కార్యక్రమాలను సమర్థనీయంగా సాగించడానికి అనువైనవాతావరణం సృష్టించడానికి ఈ విధానం తగునని పంచాయతీలుగా పరిపాలన నిర్వహించుకొంటున్న కొన్ని గ్రామాలను కలపి పురపాలక సంఘముగా మార్చుట వికేంద్రీకరణకు స్వస్తిచెప్పి కేంద్రీకరణకు పూనుకోవడమే అవుతున్నది. జిల్లా బోర్డులకంటె బ్లాకుకౌన్సిల్సు సమర్థనీయంగా పనిచేయగలవన్న నిర్ణయంతో జిల్లా బోర్డులను రద్దుచేసి, బ్లాకుకౌన్సిల్సును స్థాపించుకుంటున్న మనం గ్రామీణ వాతావరణంలో సమర్థనీయముగా పనిచేస్తున్న పంచాయితీలను గద్దుచేసి, వాటిస్థానే కేంద్రీకృత వ్యవస్థను నెలకొల్పడం వాంఛనీయము కాబోదు. అందువల్ల నిడుబ్రోలు, పొన్నూరు పంచాయతీలను పురపాలక సంఘంగా ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వం తన ఉద్దేశము విరమించడం న్యాయం.

పొన్నూరు | ఇట్లు
8-10-58 | జి.పరంధామయ్య
ఎం. ఎల్. ఎ.

—

బొల్లారం పాదరక్షల ఫ్యాక్టరీ

సికింద్రాబాద్, అక్టోబర్ 8

బొల్లారం టానరీస్ ఫ్యాక్టరీ గత నెల 26 వ తేదీ నుండి మూసివేయబడినందున బేగంబజారులో గల దీని యజమాని ఇంటిముందు ఆ ఫ్యాక్టరీ పనివారలు ప్రారంభించిన బైఠాయింపు సత్యాగ్రహం లేబర్ కాన్సిలియేషన్ ఆఫీసర్ ఎస్. ఎ. ఎమ్. మూసపీజోక్యంపై విరమించబడినది.

—

రాజభవన్ వార్తలు

హైద్రాబాద్, అక్టో 8

గవర్నర్ నేడు విశాఖపట్టణం మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ ఎస్. సూర్యారావు, శ్రీ జానకీప్రసాద్ (హైద్రాబాద్), భారత పురాతత్వ పరిశోధనాశాఖ సంయుక్త డైరెక్టర్ శ్రీ పి.సి.చోబ్రాలనుకలుసుకొన్నారు

బీహార్ గవర్నర్ డా॥ జాకీర్ హుసేన్ రాజభవన్‌ను విడచి ఢిల్లీ వెళ్ళారు.

కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొ॥ హుమాయూన్ కబీర్ నాగార్జునసాగర్ నుండి తిరిగి వచ్చారు.

సాయంత్రం శ్రీమతి లలితా సదాశివ్ వెస్లీ బాలికోన్నత పాఠశాలలో విల్లల శాస్త్రక్రమానికి హాజరైనారు.

కార్మికసంఘం చేపడితే పారిశ్రామిక వివాదమవుతుంది

హైకోర్టు న్యాయమూర్తి వివరణ

హైద్రాబాద్, అక్టోబర్ 8

మేనేజిమెంటుతో పనివాడికి గల వివాదం విషయమై ఒక కార్మిక సంఘం గనుక వివాదాన్ని లేవదీస్తే అది పారిశ్రామిక వివాదం అవుతుందని న్యాయమూర్తి శ్రీ ఎం. శేషాచలపతి నేడు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో పేర్కొన్నారు.

గుంటూరు లేబర్‌కోర్టు ఉత్తర్వును మార్పు చేయాలని కోరుతూ తెనాలి కళ్యాణి ప్రెస్ యజమానులు పెట్టుకొన్న పిటిషన్‌ను త్రోసివేస్తూ సాధారణంగా నష్టపడినవారే దరఖాస్తును పెట్టగలరనీ, కాని ఆ వివాదాన్ని కార్మిక సంఘం లేవదీస్తే అది పారిశ్రామిక వివాదం అవుతుందని సుప్రీంకోర్టు పేర్కొన్నదనీ న్యాయమూర్తి అన్నారు.

తెనాలి కళ్యాణిప్రెస్ శ్రీ దాసరి ముత్తయ్య అనేవానిని తొలగించినది. తమ ప్రెస్‌లో పని తగ్గిపోయినందున అతనిని తొలగించవలసి వచ్చిందేనని పేర్కొన్నది కాని గుంటూరు లేబర్ కోర్టు వెంటనే అతనిని పనిలోకి తీసుకోవాలనీ, తొలగించివేతకాలానికి కూడ జీతమివ్వాలనీ ఉత్తర్వు చేసింది.

(ఎ. ఎన్. ఎస్.)

.....

మణిపూరు సరిహద్దులో నాగుల విద్రోహ చర్యలు

కొండలచాటున దాగి ఉండి కార్లను దోచుకుంటున్నారట

ఇంఫాల్, అక్టోబరు 8

నాగవిప్లవ కారుల దుండగచర్యలు మళ్ళీ తీవ్రరూపం దాల్చినవి. మణిపూరులో వారు కొండలచాటున దాగి ఉండి మోటార్‌కార్లు, తదితర వాహనాలను దోచుకొంటున్నారు.

మణిపూరు అంతటా, నాగాకొండలలోనూ రక్షణ చర్యలు ఎక్కువ చేయబడినవి. నాగావిప్లవకారులపై అస్సాం రైఫిల్స్ మరియు మణిపూర్ రైఫిల్స్ పోలీసులు దాడిచేస్తూ వారి కార్యకలాపాల్ని అదుపులో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

—

గ్రామ సహాయక శిక్షణ కేంద్రం

హైద్రాబాద్, అక్టోబరు, 8

వ్యవసాయశాఖమాత్యులు శ్రీ పి. తిమ్మారెడ్డిగారు జమ్మలమడుగు బ్లాకులోని యస్. ఉప్పలపాడులోని మగ్రామసహాయక శిక్షణ కేంద్రానికి ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో జనాభాలో 70 శాతం గల రైతులుఐకమత్యంగా వుంటే క్షణకాలములోనే దేశాన్ని మార్చివేయవచ్చునన్నారు, గ్రామనాయకులు, సహాయకులు, వ్యవసాయ పశుపోషణ, పారిశుద్ధ్య కార్యక్రమాలలోని నూతన విధానాలను నేర్చుకుంటే వారు నిజమైన నాయకులుగా తయారై గ్రామాభివృద్ధి సుకరమవుతుందని మంత్రిగారు సూచించారు. శ్రీ కొండారెడ్డిగారు అధ్యక్షతవహించారు. అనంతరం మంత్రిగారు శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు పంచాయతీ పార్కులోని గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు

— —

ఈయేడు పతాకదినోత్సవం

హైద్రాబాదు, అక్టోబరు 8

ఈ యేడాది పతాకదినాన్ని డిసెంబరు 7న కాకడిసెంబరు 5న జరుపడానికి కేంద్రం నిశ్చయించింది. డిసెంబర్ 7వతేదీ ఆదివారం కావడం వల్ల యీ మార్పు జరుగుతున్నట్లు రాష్ట్రప్రభుత్వ ఒక ప్రకటన చేసింది

వరదబాధిత గ్రామాల్లో జె.వి. పర్యటన

బెల్లంపల్లిలో ఘనస్వాగతం

హైద్రాబాద్, అక్టో 8

ఇటీవల హైద్రాబాద్ ఐ-ఎన్-టి-యు-సికి అనుబంధింపబడిన హైద్రాబాదు కెమికల్ మరియు ఫెర్టిలైజర్స్ సంఘానికి గత ఆదివారంనాడు బెల్లంపల్లిలో విద్యుచ్ఛక్తి, నీటి పారుదల శాఖామంత్రి శ్రీ జె.వి. నర్సింగరావు ప్రారంభోత్సవం చేశారు.

ఖానాపూర్, లక్సెట్టిపేట ప్రాంతములలో "పదయాత్ర" జరుపుతూ ఆయన బెల్లంపల్లివచ్చారు. ఆయనను ప్రజలు ఊరేగించారు. ఆతరువాత గాంధీచౌకులో మహాత్మాగాంధీ విగ్రహానికి మంత్రి పూలమాల వేశారు. మంత్రి బేసిక్ ఉన్నత పాఠశాల కెమికల్ ఫ్యాక్టరీని కూడ సందర్శించారు. డబ్బులేక, ముడిపదార్థాల కొరతవల్లా రెండు పథకాల్ని ఫ్యాక్టరీ వదులుకోవలసి వచ్చిందని ఫ్యాక్టరీ మేనేజర్ మంత్రికిచెప్పారు. ఈవిషయాన్ని తాను పరిశీలిస్తానని మంత్రి అన్నారు.

ఆ తరువాత జరిగిన బహిరంగ సభలో హైద్రాబాదు ఐ-ఎన్-టి-యు-సి- అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి మంత్రిని ఆహ్వానించారు. హైద్రాబాదు కెమికల్స్, ఫెర్టిలైజర్స్‌యూనియన్ ఆశయలక్ష్యాలను వివరించారు. బెల్లంపల్లి మండలి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మంత్రికి సన్మానపత్రాన్ని సమర్పిస్తూ బెల్లంపల్లికి విద్యుచ్ఛక్తిని సరఫరాచేయాలని కోరారు.

మాలువడికే పోటీలో గెలుపొందిన వారికి మంత్రి ఖాదీవస్త్రాలను బహూకరించారు. కాంగ్రెసు, గౌడసంఘ కార్యకర్తల్ని ఉద్దేశించి ప్రసంగించారు.

అక్టోబర్ 6న నిర్వూరులో మంత్రి వరద బాధిత గ్రామాల్ని సందర్శించారు. వరదలవలన నష్టపడినవారికి బ్లాంకెట్లు, రిలీఫు పంచారు. పెద్దవాగు వరదలకు చాల గుడిసెలు కొట్టుకొని పోయిన అండవల్లిగ్రామాన్ని ఆయన సందర్శించారు. రిలీఫ్‌గా మంజూరయిన 50 వేలలో రు. 45 వేలు బాధితులైనగ్రామస్థులకుపంచడం జరిగింది. సాయంత్రం నిర్వూర్‌లో ఐ-ఎన్-టి-యు-సి- ఏర్పాటుచేసిన బహిరంగసభలో మంత్రి ప్రసంగించారు. శ్రీ జి-వెంకటస్వామి (ఎం-ఎల్-ఏ), శ్రీ జి. సంజీవరెడ్డి మంత్రికిస్వాగతంచెప్పారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రంగారెడ్డి, శ్రీ అరిఫ్ ఖాన్ కూడా ప్రసంగించారు. ఆరాత్రి మంత్రి ఐ-ఎన్-టి-యు-సి కార్యాలయాన్ని సందర్శించారు. (ఎ-ఎన్-ఎస్)

...—

దేవరకొండ మేరి పనివారల సహకారసంఘం

దేవరకొండ, అక్టోబర్ 8

దేవరకొండ తాలూకాలోని మేరె పనిచేసేవారు సుమారు 100 మంది దేవరకొండ కోఆపరేటివ్ గోదాములో శ్రీ కొండల్‌రావుగారి అధ్యక్షతన సమావేశమైనారు. అందులో శ్రీ కోఆపరేటివ్ ఇనస్పెక్టర్‌గారు, సెక్రటరి చేసేత సహకార సంఘం పాల్గొన్నారు. రెండు సం॥ల నుంచి వర్షాలు లేక తాలూకా గ్రామపరిస్థితులు బాగా లేనందున కుట్టుపనివాండ్లకు చాలా కష్టపరిస్థితి వచ్చినదని కావున కోఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసుకొనేందుకు తీర్మానించబడినది.

—...

రేడియో నివేదిక

హైద్రాబాద్, అక్టోబర్ 8

అక్టోబర్ 10 న వివేకవర్ధినీ విద్యాసమితి స్వర్ణోత్సవాలకు ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం చేసే కార్యక్రమాన్ని ఆరోజు రాత్రి 10 గంటలకు హైద్రాబాద్ రేడియో ప్రసారంచేస్తుంది.

(మొదటి పేజి తరువాయి)

మూలలనుండి 800 మంది నర్సులు యీ సమావేశానికి వచ్చారు. పాకిస్తాన్, బర్మా, ఆయిలాండ్, లెబనాన్‌లనుండి సుహృద్భావ ప్రతినిధి వర్గాలు కూడా హాజరయ్యాయి.

రాష్ట్రపతినుండి, మౌంట్‌బాటెన్ పతినుండి, రాజకుమారి అమృతకౌర్ నుండి శుభ సందేశాలందాయి.

ఈస్వర్ణోత్సవసమావేశంలోకుమారి ఎడిత్ ఇ- పాల్ ప్రసంగిస్తూ నర్సుల జీతాలను సహేతుకంగా యేర్పాటు చేయాలనీ వారానికి 48 గంటలప్రకారము వర్కింగ్ గంటలు తగ్గించాలనీ ఒక యేడాది సర్వీసుగల పెంపరరీ నర్సుల్ని పర్మినెంటుచేయాలనీకోరారు. పనిగంటలుతగ్గిస్తే ఎక్కువమంది శిక్షిత మహిళలు నర్సులుగా చేరే అవకాశం ఉన్నదని ఆమె భావించారు. ఉన్నంతలో అర్హతగలిగిన నర్సులందర్నీ విని యోగించుకోడానికివీలుగాప్రస్తుత నిబంధనలు పరిశీలింపబడాలని ఆమె కోరారు. సామర్థ్యాన్నిబట్టి లింగభేదముతో పనిలేకుండా సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ పదవులకు నర్సులను నియమించాలని కూడా ఆమె అభ్యర్థించారు.

ఉస్మానియా మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డా॥ బంకట్ చంద్రస్వాగతోపన్యాసమిచ్చారు. కుమారి ఇ- డిసీక్వీరా కృతజ్ఞతలర్పించింది.

(యు.పి.ఐ)

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్

ఈ దిగువ అంశములను పరిశీలించుటకై చార్మినార్ షహాలోని కార్పొరేషన్ హాలులో 1958 అక్టోబరు 16 వ తేదీ గురువారం సాయంత్రం 5 గంటలకు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నెలసరి సమావేశం జరుగుతుంది.

(1) గత సభాచర్య ధ్రువీకరణ.
(2) ప్రశ్నోత్తర కార్యక్రమం.
(3) స్థాయీ సంఘ తీర్మానం: ఉద్యోగాలు- ఇద్దరు హెడ్. ఎం.సి. న్యాయ సలహాదార్ల నియామకాలు – దరఖాస్తుల జాబితా.
(4) " గ్రాంటు- హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్- 1958-59 లో హైద్రాబాద్ నగరంలో కొన్ని సౌకర్యాల కల్పనకై సహాయక గ్రాంటు రు. 1028500/- మంజూరీ తెలియపరచుట.
(5) " మద్రాసు వినోదపు పన్ను చట్టం 1939 తెలంగాణ ప్రాంతానికి విస్తరణ- కమర్షియల్ టాక్స్ శాఖ పరిపాలనాధికారం.
(6) అక్రైయి జాయింట్ కమిటీ తీర్మానం: అక్రైయి జాయింట్ కమిటీ ఉప నిబంధనల్లో సవరణ.
(7) స్థాయి సంఘ తీర్మానం: డి వార్డు లేబర్ కాలనీకి విద్యుచ్ఛక్తి సప్లయికి సంబంధించిన రు. 2040.82 లు చెల్లించుట.

[బి. ఆర్. కపూర్]
మున్సిపల్ సెక్రెటరీ

నేటి రాత్రి నేటి రాత్రి

వినోద ప్రొడక్షన్స్

* మహాదేవి * (తెలుగు)

తా: పావిత్రి, ఎమ్ ఎన్. రాజం, చంద్రబాబు.

రహత్‌మహల్ ముషీరాబాద్.

నేడు 2 ఆటలు:– 6–00 మరియు 9-30 గం॥ మరియు భారత్ టాకీస్ భువనగిరి.

[Cima] పూర్ణా విడుదల.

పసందైన 10 వ వారము

పుష్పపిక్చర్స్ వారి,

* ఘర్ సంసార్ *

తా: నర్గిస్, బాల్‌రాజ్ సహానీ, రాజేంద్రకుమార్.

అశోక్ & మనోహర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

(Trupix) విజయ రిలీజ్.

రేపే సా॥ 2-30 నుండి బ్రహ్మాండమైన విడుదల

అత్తా కోడళ్ళకు చక్కని తార్కాణము చూపు ఉత్తమ కథావస్తువు

వేలాది ప్రేక్షకుల నానందపరచు ఉత్తమ వినోద చిత్రము.

కుటుంబములకు అత్యుత్తమ ఆకర్షణీయ గాథ.

అనుపమా వారి

అత్తా ఒక ఇంటి కోడలే

(తెలుగు)

తా॥ జగ్గయ్య, రమణారెడ్డి, రమణమూర్తి, పెరుమాళ్ళు, గిరిజ, హేమలత, ప్రమీల, సూర్యకాంతం, చదలవాడ.

దర్శకత్వం: తిలక్.

-: ఒకే ప్రాయము :-

సాగర్ హైద్రాబాద్. | చిత్రా సికింద్రాబాద్. | రాజరాజేశ్వరి వరంగల్.

రేపు 8 ఆటలు; 2-30, 6-0, 9-30 గం॥

[Cima] పూర్ణా విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd at the Goikonda Press Hyderabad (A.P.)